ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి 9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -214 | పేజీలు - 12 | వెల - 03/- | బుధవారం 12 నవంబర్ 2025


## సూత్రధారులను వదిలిపెట్టం

### ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏకి అప్పగించిన కేంద్ర హోంశాఖ



- 13కి చేరిన మృతుల సంఖ్య, 25 మందికి గాయాలు
- పేలుళ్లకు పుల్వామాతో సంబంధాలున్నట్లు అనుమానాలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష
- సూత్రధారులను వదిలిపెట్టబోమని స్పష్టం చేసిన ప్రధాని
- రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్, భద్రత కట్టుదిట్టం

**ఢిల్లీ, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారికంగా స్వీకరించింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కి పెరిగింది. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పేలుడు ఘటన

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

### కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- రాష్ట్రవ్యాప్తంగా 50 పార్కులకు వర్చువల్‌గా శ్రీకారం
- రూ.25,256 కోట్ల పెట్టుబడులతో 25 పరిశ్రమల ప్రారంభోత్సవం
- పారిశ్రామికవేత్తలకు అన్ని వసతులు కల్పిస్తామన్న సీఎం
- చెత్త నుంచి సంపద సృష్టించడం కొత్త విధానమని వెల్లడి
- గత పాలనలో పారిశ్రామికవేత్తలు పారిపోయారని విమర్శ



**కనిగిరి నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో మిగతా 2లో.

## భారత్‌తో ఒప్పందానికి చాలా దగ్గరలో ఉన్నాం



: ట్రంప్ కీలక ప్రకటన

- గత ఒప్పందాల కంటే ఇది భిన్నమైందని, న్యాయబద్ధంగా ఉంటుందని వెల్లడి
- ప్రధాని మోదీతో తనకు అద్భుతమైన సంబంధాలున్నాయని వ్యాఖ్య

భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు చాలా దగ్గరలో ఉన్నామని ఆయన వెల్లడించారు. గతంలో జరిగిన ఒప్పందాలకు ఇది పూర్తిగా భిన్నంగా, ఇరు పక్షాలకు న్యాయం చేకూర్చేలా ఉంటుందని స్పష్టం చేశారు. అందరికీ ప్రయోజనం కలిగించేలా ఈ ఒప్పందం రూపుదిద్దుకుంటోందని ట్రంప్ తెలిపారు. మిగతా 2లో.

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి...

- ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని గుర్తింపు
- ఈ దాడితో తమకు సంబంధం లేదని ప్రకటించిన టీటీపీ



ఇస్లామాబాద్ **నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, మిగతా 2లో.



## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

### సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్

### తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి

**అమరావతి, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ మిగతా 2లో.

## ఓటెత్తిన బీహార్

### రెండోవిడతలో 67.14 శాతం పోలింగ్

### రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో ఓటింగ్



2లో.

## జూబ్లీహిల్స్‌లో 47.16 శాతం పోలింగ్

- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

హైదరాబాద్,**నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. మిగతా 2లో.





## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

### పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్



- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,**నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మిగతా 2లో...

## కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

- తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ కేసులో దర్యాప్తు వేగవంతం
- టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు జారీ
- ఈ నెల 13వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశం
- సుబ్బారెడ్డి హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా జరిగిందన్న ఆరోపణలు



2లో.

## మెడికల్ కాలేజీలపై నేడు వైసీపీ ర్యాలీలు

### విజయవంతం చేయాలంటూ నేతలను కోరిన సజ్జల

### తిరుపతి లడ్డూపై ఆధారాల్లేకుండా ఆరోపణలంటూ ధ్వజం



**అమరావతి, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-** మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ బుధవారం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ర్యాలీలను చేపట్టనుందిమిగతా 2లో...

# పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి...

**(మొదటి పేజీ తరువాయి)**20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు.స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు."నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది. ఆనాటి దాడిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొంతకాలంగా పాకిస్థాన్ టీటీపీ ఉగ్రవాదుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత పాక్‌లో టీటీపీ కార్యకలాపాలు పెరిగాయి. టీటీపీ నాయకులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తుండటంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

**(మొదటి పేజీ తరువాయి)**

సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు.అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## భారత్‌తో ఒప్పందానికి చాలా దగ్గరలో ఉన్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

భారత్‌కు అమెరికా నూతన రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రంప్, ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. గోర్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీతో తనకు అద్భుతమైన సంబంధాలున్నాయని అన్నారు. అమెరికాకు ఉన్న అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో భారత్‌తో ఉన్న వ్యూహాత్మక బంధం ఒకటని ఆయన అభివర్ణించారు. "ప్రపంచంలోని పురాతన నాగరికతల్లో ఒకటైన భారత్ అద్భుతమైన దేశం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాకు ముఖ్యమైన ఆర్థిక, వ్యూహాత్మక భద్రతా భాగస్వామి. సెర్గియో నియామకంతో ఈ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని నేను విశ్వసిస్తున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు.అక్టోబర్‌లో సెనేట్ ఆమోదం పొందిన 38 ఏళ్ల సెర్గియో గోర్, భారత్‌కు అత్యంత పిన్న వయస్కుడైన అమెరికా రాయబారిగా రికార్డు సృష్టించారు. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఈయన, గతంలో వైట్‌హౌస్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా గోర్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా మాట్లాడుతూ.. "అధ్యక్షుడు, నేను ఇద్దరం భారత్‌ను ప్రేమిస్తాం" అని వ్యాఖ్యానించారు.

## కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

**తిరుమల నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీన తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో స్పష్టంగా పేర్కొంది.

వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా పదవిలో ఉన్న సమయంలోనే శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, దర్యాప్తును వేగవంతం చేసింది. కేసులో కీలక ఆధారాలు సేకరించే పనిలో భాగంగా ఇప్పుడు కీలక వ్యక్తులను విచారించడంపై దృష్టి సారించింది.


ఇప్పటికే ఈ కేసులో భాగంగా దర్యాప్తు అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కొంతమంది అధికారులు, నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను కూడా విచారించింది. ఇప్పుడు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వైవీ సుబ్బారెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ కేసులో అత్యంత కీలకంగా మారనుంది.

# ఓటెత్తిన బీహార్

### రెండోవిడతలో 67.14 శాతం పోలింగ్

### రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో ఓటింగ్

**పాట్నా:, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. 20 జిల్లాల పరిధిలోని 122 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరగగా.. ఈ విడతలో 3.7 కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ ముగిసే సమయానికి రికార్డు స్థాయిలో 67.14శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.తొలి విడతలోనూ 65.9 శాతం భారీ పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక శాతం పోలింగ్ నమోదైనట్టు సమాచారం. 2000లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57 శాతం ఓటింగ్ నమోదు కాగా.. ఇప్పటివరకు ఇదే గరిష్టం కావటం విశేషం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. ఇక సర్వేల ఫలితాలు వస్తున్నా.. కొన్ని సందర్భాల్లో ఆ ఫలితాలు తారుమారైన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడికానున్నాయి.

# సూత్రధారులను వదిలిపెట్టం

**(మొదటి పేజీ తరువాయి)**

దర్యాప్తు సంస్థలు ఈ కేసు మూలాల్లోకి వెళ్లి నిందితులను పట్టుకుంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం స్పష్టం చేశారు.

సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హ్యుందాయ్ ఐ20 కారులో శక్తిమంతమైన పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. అమోనియం నైట్రేట్, ఫ్యూయల్ ఆయిల్, డిటోనేటర్లను ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ ప్రాథమిక నివేదికలో వెల్లడైంది. ఈ కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్ఐఏకి అప్పగించదింది. ఈ కేసును చేతిలోకి తీసుకున్న వెంటనే ఎన్ఐఏ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా తనిఖీలు ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడ పడుతూ, సాక్ష్యాధారాలను సేకరించే పనిలో నిమగ్నమైంది.

**అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్ష**

ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం తన నివాసంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా, ఎన్ఐఏ డీజీ సదానంద్ వసంత్ దాతే పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్‌గా హాజరయ్యారు. అన్ని కోణాల్లోనూ లోతైన దర్యాప్తు జరుగుతుందని అమిత్ షా తెలిపారు.

**పుల్వామాతో సంబంధాలు**

పేలుడుకు ఉపయోగించిన కారుకు జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాతో సంబంధాలున్నట్లు ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. పుల్వామాకు చెందిన ఓ వ్యక్తి ఈ కారును కొనుగోలు చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. అనుమానితుడు ఒక్కడే కారులో ఎర్రకోట పార్కింగ్ ప్రాంతంలోకి వచ్చి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీలో నమోదైంది. టోల్ ప్లాజాలతో సహా 100కు పైగా సీసీటీవీ క్లిప్పింగులను పరిశీలిస్తూ దర్యాగంజ్ వైపు కారు ప్రయాణించిన మార్గాన్ని పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తి పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ అయి ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం పేలుడు పదార్థాల చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పహార్‌గంజ్, దర్యాగంజ్ ప్రాంతాల్లోని హోటళ్లలో రాత్రంతా దాడులు నిర్వహించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినళ్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

**(మొదటి పేజీ తరువాయి)**

వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు.

గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

**సంపద సృష్టి.. ప్రజల భాగస్వామ్యం**

రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**వెనుకబడిన ప్రాంతాలకు పెద్దపీట**

వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి,

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

**(మొదటి పేజీ తరువాయి)**

మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని

ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## మెడికల్ కాలేజీలపై నేడు వైసీపీ ర్యాలీలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ నెల ఏడో తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు నిర్వహిస్తామని జగన్ ప్రకటించారు. ఆ తర్వాత, ఈ నిరసనను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు. శాసనసభా నియోజకవర్గాల వారీగా చేపట్టే ఈ ర్యాలీలను విజయవంతం చేయాలని లోక్‌సభ నియోజకవర్గాల సమన్వయకర్తలను వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం ఆయన పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. తిరుమల లడ్డూపై ఆధారాల్లేని ఆరోపణలు చేస్తున్నారంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. లడ్డూలో రసాయనాలు కలిశాయంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో ఆవునెయ్యి కల్తీ అయ్యిందని విమర్శించారని.. ఇప్పుడు రసాయనాలు కలిశాయంటూ ఆధారాల్లేకుండా మాట్లాడుతున్నారని సజ్జల ధ్వజమెత్తారు.

## జూబ్లీహిల్స్‌లో 47.16 శాతం పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు.

# న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల తనిఖీ

## మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు :డా. కె. వెంకటేశ్వర్లు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిర్మాణంలో ఉన్న న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్‌లోని క్రిటికల్ కేర్ బ్లాక్ సివిల్ వర్క్ పురోగతిని ఏపీ ఎంఎస్ఐడీసీ సంబంధిత అధికారులు ఈ రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %ಡ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించడానికి ఆధునిక సదుపాయాలతో కూడిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ను త్వరితగతిన పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్మాణ పనుల నాణ్యత, భవన నిర్మాణ దశలు, వైద్య పరికరాల ఏర్పాటు వంటి అంశాలను అధికారులు సమీక్షించారు అని తెలిపారు.అలాగే ఆసుపత్రి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు, సివిల్ వర్క్ నాణ్యతను కాపాడుతూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, ఏపీ ఎంఎస్ఐడీసీ ఇంజనీర్లు శిల్ప, సెల్వం, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల్లో భద్రతా తనిఖీల ముమ్మరం

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమం






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి పూట ప్రయాణించే ప్రైవేట్, ఆర్టీసీ ట్రావెల్ బస్సుల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తూ లోపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కర్నూలు పోలీసులు స్టాప్ %-% వాష్ అండ్ గో కార్యక్రమాన్ని అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు అమలు చేస్తున్నారు.హైదరాబాద్%-%బెంగుళూరు, హైదరాబాద్%-%చెన్నై నేషనల్ హైవే%-%40, హైవే%-%44 మార్గాల్లో లారీలు, ప్రైవేట్ ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ వాహనాలను ఆపి డ్రైవర్లకు నీటితో ముఖం కడుక్కునే అవకాశం కల్పిస్తున్నారు.డ్రైవర్లు నిద్రమత్తు లేకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని, తమ కుటుంబాలను గుర్తు చేసుకుని జీవన భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.అతి వేగం, తప్పు దారుల్లో ప్రయాణం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# కర్నూలు జిల్లా పోలీసులు అప్రమత్తం జిల్లాలో విస్తృత తనిఖీలు

## ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసు విభాగం





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)**ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్. ఆదేశాలతో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.స్పెషల్ పార్టీ బృందాలు, పోలీసు జాగిలు, బాంబు స్క్వాడ్ బృందాలు కలిసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు, దేవాలయాలు, మసీదులు, ముఖ్య రహదారులు, టోల్‌గేట్లు, లాడ్జీలు, రద్దీ ప్రదేశాలు తదితర ప్రాంతాలలో వాహనాలు, లగేజీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించాయి.అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినప్పుడు వెంటనే డయల్ 112 లేదా 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు, అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,



**పాణ్యం ప్రతినిధి, నవంబర్11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఎక్స్‌రే సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కొత్త సౌకర్యం రోగులకు ఉచిత సేవలను అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అంతేకాకుండా రోగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత, డాక్టర్ వేణుగోపాల్, తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

## రాష్ట్ర సంచాలకుడు డి. దేవానంద్ రెడ్డి సూచనలు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) రాష్ట్ర సంచాలకుడు డి. దేవానంద్ రెడ్డి, జిల్లాలోని 26 కేజీబీవీ ప్రిన్సిపాళ్లతో మంగళవారం కర్నూలు వర్చువల్ స్టూడియోలో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు "విజయపథం" కార్యక్రమాన్ని జూలై 15 నుండి ప్రారంభించామని, దాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లపై ఉందని పేర్కొన్నారు.గతంలో పరీక్షల ముందు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించేవారని, అయితే ఈసారి ప్రారంభం నుంచే రోజువారీ పరీక్షలు, ఉదయం స్టడీ అవర్స్ వంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక పాఠ్యాంశాలు బోధించాలి, విద్యార్థుల నిరంతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.
భోజనం వండేటప్పుడు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు అదనపు పథక సమన్వయకర్త ఎ.పి. సమగ్ర శిక్ష, కర్నూలు ఎస్. సామ్యూల్ పాల్,
గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి (జి సి డి వో )యం. మేరి స్నేహలత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ఫెడ్ ద్వారా తక్షణమే ఏర్పాటు చేయాలి

## మద్దతు ధర 2400/- ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేయాలి

### :-పి.వెంకటేశ్వర్లు(సిపిఐఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి)



**పాములపాడు నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
మంగళవారం నాడు సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ అఖిలభారత కిసాన్ మహాసభ బృందం మొక్కజొన్న రైతులను కలిసి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పంటను నంద్యాల జిల్లాలో విస్తారంగా పండించారని అనేక తుఫాన్ వల్ల రైతుల పంట దిగుబడి తగ్గిందని ఎకరాకు కనీసం 15 కింటాలు కూడా దిగుబడి రావడం లేదని రైతు ఎకరాకు పెట్టుబడి 30 నుండి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట నష్టపోవడం జరిగిందన్నారు. తీరా చూస్తే పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు. ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పు తెచ్చి పంటను పండించిన మార్కెట్లో అమ్మేసరికి ప్రభుత్వం మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారస్తులు, దళారులు కుమ్మక్కై 1700/- ,1600/- రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతు క్వింటాలుకు 600 రూపాయలు నష్టపోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు రైతులు నష్టపోతున్న చూసే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే మొక్కజొన్న రైతులు 60% పైనే పంట కోత కోశారని మరి కొద్ది రోజుల్లోనే పంట పూర్తయ్య పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పెంచినటువంటి ధర దళారులకు వ్యాపారస్తులకు దక్కే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది అని గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేదికలపైన గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అందువలన తక్షణమే మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రాలు అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, రైతులకు.రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు టి.నరసింహులు, వేల్పుల.ఏసన్న, శ్రీరాములు, రుద్రవరం గ్రామ రైతులు గొల్ల సురేష్. ఎస్.సద్దాం, నబిరసూల్, అల్లా ప్రకాష్, మహేష్, మన్సూర్, రాజు, శాలు భాష తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పేద కుటుంబంలో విద్యా కుసుమాలు

## ఒకే ఇంట్లో అన్నదమ్ముల ఇద్దరికి మెడిసిన్ సీట్లు -కష్టపడి చదివితే అందలం ఎక్కడం కష్టమేమీ కాదంటున్న గిరిజన విద్యార్థులు



**పాణ్యం ప్రతినిధి నవంబర్,11 ,(ప్రజా రిపబ్లిక్ న్యూస్),**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందిన నంద్యాల జిల్లా వాసులు ఎంబిబిఎస్ చెట్లు దక్కించుకోవడంతో యావత్ గిరిజన జాతికే గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కొనియాడారు.
మంగళవారంస్థానిక మండలంలోని కాటసాని రాంభూపాల్ రెడ్డి తండకు కు చెందిన కృష్ణ నాయక్ అలియాస్ కిట్ట శాంతి బాయి లకు జన్మించిన ఇద్దరు కుమారులు 2005 సంవత్సరం మెడిసిన్ లో ఎంబిబిఎస్ సీట్లు దక్కించుకున్నారు. ఒకే కుటుంబంలో గిరిజన విద్య కుసుమాలు ఎంబిబిఎస్ సీట్లు దక్కించుకోవడం యావత్ గిరిజన జాతికే గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మరియు రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ రాంభూపాల్ రెడ్డి తాండకు చేరుకొని వారి కుటుంబానికి అభినందించి శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఆ కుటుంబం ఉన్నాయని మారుమూల గిరిజన ప్రాంతాల్లో జన్మించి ఇద్దరి కుమారులను కూలి పనులు చేసుకొని గౌండ పని చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ ఎన్నో కష్టాలు పడి వారి భవిష్యత్తుకు దారి చూపిస్తూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పటికీ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం కు మెడిసిన్ లో ఎంబిబిఎస్ సీట్లు సొంత జిల్లాకు కర్నూల్ లోనే కుమారులకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.
ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని సహాయ సహకారాలు అందించాలని రాజు నాయక్ కోరారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## ప్రతి విద్యార్థి వారి లక్ష్యం వైపు అడుగులు వేయాలి







**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం నాడు,నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల కేంద్రంలో ఉన్న గోరుమానుకోండ ఏపీ మెడల్ స్కూల్ లో ,ర్యాగింగ్ వద్దు - స్నేహం ముద్దుఆత్మ హత్యలు వద్దు - బ్రతికి సాధిద్దాం"అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్వీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక్రిష్ణ నాయక్ అధ్యక్షత వహించడం జరిగింది .ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాథ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగ సురేంద్ర యాదవ్,లు మాట్లాడుతూ ర్యాగింగ్ ల పైన రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, అంతె కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలలో విద్యార్థులు అనేక కారణాలతో చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు.
మన దేశం లో రోజు రోజుకు విద్యార్థుల ఆత్మ హత్యలు ఎక్కువైపోతున్నాయి వాటిని తగ్గించడానికి విద్యార్థుల లో ధైర్యాన్ని పెంపొందించడానికి అనేక రూపాలలో విద్యార్థుల కోసం అవగాహనా సదస్సులు లాంటివి %=ఎఫ్% ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది, అని అన్నారు.అదేవిధంగా చట్టలపైన అవగాహనా రావలని ప్రతి ఒకరు రాజ్యాంగంను గౌరవించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి , బేతంచెర్ల మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ లు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు అనేక రూపాలలో అన్యాయం జరుగుతూనే ఉంది రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన న్యాయంమాత్రం జరగడంలేదని మహిళలు మహిళా హక్కులు .చట్టాల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని వారు అన్నారు.అదెవిధంగా చిన్న వయసు లోనే బాల్యవివాహాలు చేయడంవల్ల వారు బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారు అని అలాగే విద్యకు దూరం అయిపోతున్నారు అని అన్నారు. అలాగే మహిళా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమం లో ఏపీ మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియదాస్ . ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్య వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కటికే భాను,కన్యాకుమారి . ఎపి మెడల్ స్కూల్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు

## రేపు జరగనున్న ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి -పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

**అనంతపురం రాప్తాడు, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కమిటీల్లో స్థానం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్, మండల పార్టీ కమిటీలను ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 13న ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తన క్యాంప్ కార్యాలయంలో మండల, క్లస్టర్ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. 13వ తేదిన అనంతపురం బైపాస్, కక్కలపల్లి క్రాస్ లోని ఆర్ కన్వెన్షన్ నందు జరిగే సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కమిటీలలో ఎంపిక చేయబడిన సభ్యులందరూ వచ్చేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ కమిటీల్లో చోటు ఉంటుందన్నారు. పార్టీ అధిష్టానం కూడా ఐవీఆర్ఎస్ తో పాటు వివిధ మార్గాల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే కమిటీలు ప్రకటిస్తోందన్నారు. కార్యకర్తలు జై కొట్టిన వారికే పదవులు ఉంటాయన్నారు. భవిష్యత్ లో ఈ కమిటీలు ఎలా పని చేయాలన్నది కూడా ఈ వేదిక ద్వారా దిశానిర్దేశ్యం చేస్తామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరగాలని శ్రేణులకు సూచించారు.



**ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యునిగా నియమింపబడిన భూమే వెంకటనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. క్యాంప్ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీలో ఇలాంటి పదవులు వస్తుంటాయని.. దీనిని అలంకారంగా కాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయాలని సూచించారు.

# భారత ప్రభుత్వం తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం 137వ జయంతి



**గుత్తి నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో మంగళవారం ఉదయం తొలి విద్యా శాఖ మంత్రి మౌలాన అబుల్ కలాం 137వ జయంతి పెన్షన ర్స్ అసోసియేషన్ కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట విద్యా శాఖ మంత్రి మౌలాన అబుల్ కలాం చిత్ర పటాలకు కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ ఈయన మక్కాలో పుట్టారు."మౌలాన "అంటే ముస్లిం మత గ్రంథాలను అవపోసిన పట్టి నవాడు అని అర్థం.ఈయన ఖురాన్ హదీస్ మొత్తం గ్రంథాలను అధ్యయనం చేశాడు. ఈయన పాఠశాల కు వెళ్ళలేదు. ఇంటిలోనే ట్యూషన్ చేప్పించు కుని పర్షియన్, అరబిక్,ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకున్నాడు. లక్షల మంది హిందువుల మృతి కి కారణ మైన ఖిలా ఫత్ ఉద్యమాన్ని వీరు సమర్థించారు. ఆలాంటి ఈయన హిందూ మెజారిటీ భారత దేశమైన మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి అయ్యారు.ఇతను మన దేశం మన ధర్మం కోసం త్యాగాలు చేసిన పండితులు, వీరులు, రాజుల చరిత్ర ను మన పాఠ్య పుస్తకాలలో చేర్చలేదు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, దేవదాసు, సంపత్, శామ్యూల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

**అనంతపురం గుంతకల్లు, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** గుంతకల్లు పట్టణంలో ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల( అటానమస్), అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా "నేషనల్ ఎడ్యుకేషన్ డే "(జాతీయ విద్యా దినోత్సవం) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన, కళాశాల ఐ క్యు ఏసి , ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ డి ఆర్. అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 1947 నుంచి 1958 వరకు విద్యా శాఖ మంత్రిగా, భారతదేశ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొని వచ్చారని వారు కొనియాడారు. భారత దేశంలో ఉన్నత విద్య అభివృద్ధికై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్( యూజీసీ), విశ్వవిద్యాలయ అనుధాయ సంఘంని విశ్వవిద్యాలయాల నాణ్యతను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి, ఆర్థిక సాయం అందించడానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థ



అని దీన్ని 1956లో స్థాపించారని తెలియజేశారు.

**బ్రిటిష్ పాలనలో ఆంగ్లమాధ్యమ విద్యా వ్యవస్థ**

కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. రవిశంకర్ శర్మ మాట్లాడుతూ స్వాతంత్రానంతరం జరిగిన విభజనలో కలాం పాకిస్తాన్ వెళ్లకుండా భారత దేశంలోనే ఉండిపోయి, భారత దేశ విద్యామంత్రిగా విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఉర్దూ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ జబ్రుల్లా మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ మదారసాలలో చదువుకొని అనేక భాషలలో పట్టు సాధించిన బహుముఖ ప్రజ్ఞాశీలని బహుభాషా కోవిదుడని పేర్కొన్నారు. కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ బి .జమీల బిబి మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో పటిష్టమైన గురుకుల వ్యవస్థ ఉండేదని, అనంతరం బ్రిటిష్ వారి పాలనలో మెకాలే మార్గదర్శకాలతో ఆంగ్లమాధ్యమ విద్యా వ్యవస్థ జరిగిందని, స్వాతంత్రానంతరం అబుల్ కలాం ఆజాద్ కాలంలో అనేక విశ్వవిద్యాలయాల స్థాపన జరిగిందన్నారు. చరిత్ర విభాగం హెచ్ ఓ డి .డాక్టర్ గోపీనాయక్ మాట్లాడుతూ భారత దేశంలో నలంద విశ్వవిద్యాలయం, తక్షశిల, ఉజ్జయిని లాంటి పేరెన్నిక గన్న విశ్వవిద్యాలయాలు ఉండేవని చైనా, టిబెట్, కొరియా లాంటి దేశాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు భారతదేశానికి విద్యను అభ్యసించడానికి వచ్చేవారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. నారాయణ,ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్.బాలకృష్ణ, కెమిస్ట్రీ అధ్యాపకులు జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోజన విద్యా సామాగ్రిని పంపిణీ చేసిన కమీషనర్.





**గుత్తి నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వయోజన విద్యా విభాగము వారి ఆదేశాల మేరకు మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ డిఆర్డిఏ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా వారి సహకారంతో గుత్తి మండలం యందు గల వయోజనులకు రాత్రి పూట వయోజన విద్య ద్వారా నిరక్షరాస్యతను రూపు మాపుటకు ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఈ సదావకాశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కమీషనర్ బి.జబ్బార్ మియా శిక్షణ పొందుతున్న విద్యా వాలంటీర్లను కోరారు.ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం,శిక్షణ, ప్రయోజనాలను వయోజన విద్య సూపర్ వైజర్ శ్రీధర్ , మెప్మా టి.యం.సి శ్రీనివాసరెడ్డి , మండల మహిళా సమాఖ్య రూరల్ ఏ.పి.యం అరుణ కుమారి , సి.ఓ లు చంద్ర శేఖర్, షరీఫ్ , సి.సి లు నాగరాజు ,రామలింగం , మీనా , రంగనాయకులు , మెప్మా ఆర్.పి లు, వి.ఓ.ఏ లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భారతరత్నకు ఘన నివాళి



**అనంతపురం జడ్పీ, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** భారత స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రి, భారత రత్న "మౌలానా అబుల్ కలాం ఆజాద్ " 138 వ జయంతిని సోమవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. మొదటగా అబుల్ కలాం చిత్ర పటానికి చైర్ పర్సన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే, బడికి వెళ్లే ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగా పేదరికం, కులం, మతం తేడా లేకుండా అందరూ సమానంగా అవకాశాలు పొందాలి అనే సదుద్దేశంతో విద్యావ్యవస్థ ఎనలేని సేవలను అందించారని ఆమె తెలిపారు. భారతరత్న అబుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తూ మనసా, వాచా, కర్మణా ఆచరిస్తూ మనం ప్రగతి పథంలో నడుద్దామనీ అదే తీరులో జిల్లాను నడిపిద్దాం అని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.శివ శంకర్, కార్యాలయ పరిపాలన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ

## మైదుకూరు ఆంజనేయులు



**అనంతపురం తాడిపత్రి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**తాడిపత్రి పట్టణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశి కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల ప్రకారం, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ సూచన మేరకు 208 పోలింగ్ బూత్ అంబేద్కర్ నగర్ లో కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణి చేసి మన స్వదేశీ వస్తువుల గురించి అవగాహన కల్పించారు. అయితే 208 పోలింగ్ బూత్ లోని అంగన్వాడి కేంద్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను గర్భిణీ స్త్రీలకు, చంటి బిడ్డల తల్లులకు అందించారు. ముఖ్యంగా కొంత మహిళలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, చెత్తను బయట వేయకుండా మున్సిపాలిటీ ట్రాక్టర్లకు అందించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు.ప్రతి రోజు మనం తీసుకొనే ఆహారంలో చిరుధాన్యాలతో చేసినటువంటి ( రాగులు, జొన్నలు,సజ్జలు,అరికలు, మునగ ఆకు, నల్ల నువ్వులు, తెల్లనువులు) వంటకాలను తీసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జూటూరు ఓబిరెడ్డి,సంజీవ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు డి. వంశీ, ఆనంద్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఈశ్వయ్య, దళిత మోర్చ అధ్యక్షుడు జి.రంగ, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు హెచ్. అమరావతి, పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

## ఎస్ఐ రాంబాబు దాతృత్వం -మానవత్వంతో అభాగ్యులకు సాయం

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ప్రస్తుతం నగరంలో చలి అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపిల్లలతో పాటు వృద్ధులు, ఆస్మా వ్యాధిగ్రస్తులు కూడా పలు ఇబ్బందులకు గురికావడంతో పాటు వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరి అన్ని ఉన్న వ్యక్తులకు ఎవరికివారు అన్ని ఏర్పాట్లను చేసుకుంటున్నారు. అయితే ఏమీలేని నిరాశ్రయులుగా ఉన్నవారు, బ్రిడ్జిల కింద, దేవాలయాల దగ్గర, రైల్వే స్టేషన్లలో ఇలా వివిధ చోట్ల ఆరుబయట చలికి వణుకుతూ బతుకు జీవుడా అంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి



అనంతపురం రూరల్ ఎస్ ఐ రాంబాబు దుప్పట్లు పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

**చలి నుంచి విముక్తి**

ఈ సందర్భంగా ఎస్ ఐ రాంబాబు మాట్లాడుతూ అనాధలు, నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేయడం తమకు సంతోషాన్ని కలిగించందని తెలిపారు. నగరంలోని అరవింద నగర్ లో ఉన్న అమరావతి ఆసుపత్రి ముందున్న బ్రిడ్జి కింద నివసిస్తున్న నిరాశ్రయులైన వృద్ధులకు ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. చలి కాలంలో కనీస సౌకర్యం కూడా లేక ఇబ్బంది పడుతున్న వృద్ధుల పరిస్థితిని చూసి చలించిన ఎస్ఐ రాంబాబు స్వయంగా దుప్పట్లను అందజేసి చలి నుంచి విముక్తి కలిగించారు. దుప్పట్లను అందుకున్న వృద్ధులు, నిరాశ్రయులు ఎస్ ఐ రాంబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఇతరులకు సాయం చేయాలని, ముఖ్యంగా వృద్ధులు, నిరాశ్రయుల పట్ల కరుణ చూపించాలని కోరారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ కేవలం శాంతిభద్రతలకే కాకుండా, సామాజిక బాధ్యతకు కూడా కట్టుబడి ఉందని ఆయన తెలియజేశారు.ఎస్ఐ రాంబాబు చూపించిన ఈ చొరవ, ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# రూ.3800 కోట్లతో బ్రైట్ ఫ్యూచర్ సంస్థ భారీ ప్రాజెక్ట్

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**అనంతపురం కళ్యాణదుర్గం, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పెదఈర్లపాడు నుండి 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు వర్చువల్ గా చేసి పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగా ఎకోరెన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కి సంబంధించిన దేశ్రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఓ2 పవర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ లకు శంఖుస్థాపన కార్యక్రమం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక వెనక పైపు గల మైదానంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, ఆర్డీవో వసంత బాబు, నెడ్ క్యాప్ పిడి శివ శంకర్, మునిసిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎకోరెన్ డెవలపర్స్ కి సంబంధించిన దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అమిత్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రమే కాకుండా, దేశానికి కూడా ఎంతో ముఖ్యమయినదని, అన్ని విధాల సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర బాబుకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఓ2 పవర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అశ్విన్ మాట్లాడుతూ 201.30 మెగా వాట్ల పవన విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చేపడుతున్నామని, ఇది



వారి కంపెనీకి తమ మొదటి ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అని కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు పలు ఎంఎస్ఎంఈ పార్కులను, పరిశ్రమలకు శంఖు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారని తెలిపారు. అలాగే మన ప్రాంతంలో కూడా పలు కంపెనీలు, ఇన్వెస్టర్ లు పెట్టుబడి పెడుతున్నారని ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత అయిదేండల్లో ఎలాంటి కంపెనీల పెట్టుబడులు తీసుకురాలేదన్నారు. మన జిల్లాలో రైతులందరూ సహకరించాలి, పరిశ్రమలు వస్తే అభివృద్ధి, ప్రత్యక్ష మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రైతులకు నేరుగా నష్ట పరిహారం చెల్లించాలని, మధ్యవర్తులను నమ్మరాదన్నారు. తిమ్మసముద్రం నందు ఎంఎస్ఎంఈ పార్క్ ను అభివృద్ధి చేస్తున్నామనే విషయం అందరికీ తెలిసిందే. వెయ్యి ఎకరాలలో డిఫెన్స్ సంబంధించిన వాటి ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మహిళలను ప్రోత్సహించే విధంగా పలు యూనిట్లకు కూడా సహకారమందిస్తామని అందులో భాగంగా ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి ఇంటి నుండి వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూయర్ తయారు కావాలని పేర్కొన్నారు. సదరు దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా 300.30 మెగా వాట్ల పవన విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా కంబదూరు, శెట్టూరు, కళ్యాణదుర్గం మండలాల పరిధిలో 2,920 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటుతో 380 మందికి ఉపాధి కల్పన దిశగా ప్రాజెక్టు మార్చి 2027 నాటికి పూర్తి కానున్నది. అలాగే ఓ2 పవర్ ఎస్జి ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ 201.30 మెగా వాట్ల పవన విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా కంబదూరు పరిధిలో 1,651 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేసి 255 మందికి ఉపాధి కలిగించే దిశగా మార్చి 227 నాటికి పూర్తి కానున్నదనీ, పరోక్షంగా కూడా సుమారు 15 వేల మందికి ఉపాధి కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. బ్రైట్ ఫ్యూచర్ అనే సంస్థ కూడా 3800 కోట్లు పెట్టుబడితో ప్రాజెక్ట్ పెట్టబోతున్నారన్నారు. ఎమ్మెల్యే సంబంధిత కంపెనీ ప్రతినిధులతో, అధికారులతో కలిసి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తహసీల్దార్ భాస్కర్, కంబదూరు తహసీల్దార్ బాల కిషన్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
బుధవారం 12 నవంబర్ 2025

# సీసీఐ పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

## - రైతు సంఘం డిమాండ్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మార్కెటింగ్ యార్డు వద్ద సీసీఐ పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించా లని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ యార్డు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ, నవంబర్ 7న ఘనంగా ప్రారంభించిన సీసీఐ కొనుగోలు కేంద్రం ఇంకా పత్తి కొనుగోలు ప్రారంభించకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. గ్రామాల్లో వ్యాపారులు తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారని, రైతులకు నష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సంఘం నాయకులు చనుమోలు సైదులు మాట్లాడుతూ, సీసీఐ పత్తి కొనుగోలులో మిల్లర్లకు అవకాశ మివ్వడం వల్ల రైతులు నష్ట పోతున్నారని తెలిపారు. గుంటూరుకు వెళ్లి పత్తి అమ్మే పరిస్థితి లేదని, స్థానిక మార్కెట్ యార్డులోనే కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక రైతులు "కాపాస్ కిసాన్ యాప్"లో స్లాట్ బుక్ చేసుకోవాల్సిన నిబంధన తో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, దీన్ని రద్దు చేసి "ఈ-క్రాప్" రిజిస్ట్రేషన్ ఆధారంగా కొనుగోలు జరపాలని కోరారు. ఈ ఆందోళనలో రైతు సంఘం నాయకులు గడిపూడి వీరప్రసాద్, కమతం పుల్లారావు, సైదల్లి, సయ్యద్ ఖాసిం, అలాగే సీఐటియు నాయకుడు కే. గోపాల్ తదితరులుపాల్గొన్నారు.

# చందర్లపాడు బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం ఉదయం నందిగామ చందర్లపాడు బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలునిర్వహించారు. ఈ సందర్భంగా రెండు చక్రాలు, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనదారుల వద్ద హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికేట్ మరియు ఇతర వాహన పత్రాలు పరిశీలించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలాన్లు జారీ చేయడం తో పాటు, ఆన్‌లైన్ ద్వారా చలాన్లను ఎలా చెల్లించాలో, మొబైల్ ఫోన్ ద్వారా పేమెంట్ చేసే విధానం ఎలాంటి దశల్లో ఉంటుందో పోలీస్ అధికారులు స్వయంగా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం హెల్మెట్ ధరించడం, అవసరమైనవాహన పత్రాలు వెంట తీసుకెళ్లడం, కాలుష్య పరీక్షలు సమయానికి చేయించుకోవడం వంటి చర్యలు తప్పనిసరి అని తెలిపారు.వాహనదారులు నియమాలు పాటించి తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణకు కృషి చేయాలని సూచించారు.

# నందిగామలో వైఎస్సార్సీపీ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కోర్ట్ రోడ్డులో వైఎస్సార్సీపీ నందిగామ నియోజకవర్గ లీగల్ సెల్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మొండితోక జగన్మోహన రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ లీగల్ సెల్ నాయకులు మరియు న్యాయవాదులతో కలిసి సంతకాలను స్వీకరించారు. పార్టీ నేతలు కూటమి ప్రభుత్వాన్ని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# జగ్గయ్యపేటలో వేముల నాగేశ్వర రావు ప్రథమ వర్థంతి కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపంలో వేముల నాగేశ్వర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను పాల్గొని వేముల నాగేశ్వర రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# పెనమలూరులో "హర్షిత గ్రాండియర్" వెంచర్ భూమి పూజా కార్యక్రమం ఘనంగా



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** పెనమలూరులో పోతన నరేష్ కుమార్ చార్వి కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో కొత్త రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ "హర్షిత గ్రాండియర్" భూమి పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో పోతన నరేష్ కుమార్ మాట్లాడుతూ, "ఉత్కృష్టమైన నిర్మాణ ప్రమాణాలతో, వినూత్నమైన సౌకర్యాలతో కూడిన ఈ వెంచర్ ప్రజలకు ఉత్తమ నివాస అవకాశాలను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు మరియు అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మురళినగర్ రివేస్ కాలువ గట్ల పక్కన ఇళ్లు కాలువలో జారిపోయిన ఘటన: బొండా ఉమ వెంటనే పరిశీలన







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలోని గుణదల 1వ డివిజన్, మురళినగర్ ప్రాంతంలో రివేస్ కాలువ ఒడ్డున కొన్ని ఇళ్లు కాలువలో జారిపోవడం గమనించబడింది. ఈ ఘటనపై స్పందిస్తూ, ప్రభుత్వ విప్ మరియు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, అధికారులు మరియు సంబం ధిత విభాగాలతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.
%మీూా% బొండా ఉమ వివరించి నట్లుగా, "వీటిల్లో నివసిస్తున్న ప్రజల భద్రత మాకు అత్యంత ముఖ్యం. తక్షణ చర్యలతో, ఇబ్బందిలో ఉన్న ప్రతి వ్యక్తిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాము. పాత ఇళ్లను తొలగించి, కాలువ గట్ల పటిష్ఠతను పెంచే పనులు వేగవంతం చేస్తాము." ఈ ఘటనల కారణంగా మట్టిపాతం వదులైపోవడం వల్ల కొన్ని ఇళ్లు పూర్తిగా కాలువలోకే జారిపోయాయి. ఈ సమస్యను వెంటనే కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకెళ్లి, ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు మరియు నివసిస్తున్న వ్యక్తుల జాబితాను రూపొందిం చారు. ఈ జాబితాలో ఉన్న వారికి ఉచిత, సురక్షిత కొత్త ఇళ్లు కేటాయించి, తదుపరి భద్రతా చర్యలను అమలు చేయనున్నారు. ప్రభుత్వం, అధికారులు, మరియు పార్టీ నాయకులు కలిసి ఈ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తారు, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటారు అని %మీూా% బొండా ఉమ తెలిపారు.



# తల్లి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తమ మాతృ మూర్తి కస్తాల మరియమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని కుటుంబ ఘాట్ వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు తమ తల్లి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు పాల్గొని మరియమ్మ స్మృతులను స్మరించారు. ఈ సందర్భంగా మొండితోక సోదరులు మాట్లాడుతూ %-% తమ తల్లి సాదాసీదా జీవన విధానం, సేవా మనసు, కష్టానికి విలువ ఇచ్చే స్వభావం తమకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# తంగిరాల సౌమ్యపై పెట్టిన కేసులు కోర్టు కొట్టివేత

## -ప్రజాస్వామ్య హక్కులు రక్షితమని తీర్పు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మంగళవారం: నందిగామ సబ్‌డివిజన్ పరిధిలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మంగళవారం రోజు విచారణలో, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పై 2019%-%2024 మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలన లో పెట్టిన అక్రమ కేసులను కోర్టు కొట్టివేసింది. ఆ సమయంలో, కంచికచర్ల మరియు పేరకలపాడు ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై, ప్రజా వ్యతిరేక విధానాలపై శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేసిన సౌమ్య పై రాజకీయ ప్రతీకారంగా తప్పుడు కేసులు నమోదు చేశారని విమర్శలు వెలువడ్డాయి. విచారణ అనంతరం జడ్జ్ కేసులలో చట్టపరమైన ఆధారం లేనని తేల్చి వాటిని రద్దు చేశారు. ఈ తీర్పుతో తంగిరాల సౌమ్య అనుచరులు, కూటమి నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తంగిరాల సౌమ్య, "నిజం ఎప్పటికీ గెలుస్తుంది. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లప్పుడూపోరాడుతాను. తప్పుడు కేసులు నన్ను వెనక్కి తగ్గించలేవు," అన్నారు. కోర్టు తీర్పు, శాంతియుత నిరసన లను పోలీస్ లేదా రాజకీయ పీడనంతో అడ్డుకోవడం సరికాదు అని స్పష్టం చేసింది.

# ఎన్టీఆర్ జిల్లా - కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాన చర్యలు :
1. 1296 ప్రత్యేక బృందాల ఏర్పాటు:
ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించేందుకు.
ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారామెడికల్ సిబ్బంది భాగంగా ఉంటారు.
2. కుష్టు వ్యాధి లక్షణాల గుర్తింపు:
చర్మంపై మచ్చలు, చెవులు, కనుబొమ్మలు, రెప్పల వెంట్రుకలు రాలిపోవడం
కనురెప్పులు మూతపడక పోవడం, ముక్కు నుండి రక్తం కారడం. చేతులు, కాళ్లలో స్పర్శ కోల్పోవడం, చల్లని/వేసవి వస్తువులు గుర్తించలేకపోవడం.
చేతివేళ్ల, కాళ్ల వేళ్ల వంకరాటం, వస్తువులు జారిపోవడం.
3. వైద్య పరీక్షలు మరియు చికిత్స:




ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహణ.
లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు, 6%-%12 నెలల వరకు ఉచిత మందుల పంపిణీ.
వైద్య సమాచారం, కేసుల డేటా ప్రత్యేక యాప్ ద్వారా నిపుణుల వద్ద చేరవేయబడుతుంది.
4. ప్రభావం మరియు గత రికార్డులు:
ఇప్పటివరకు 54 లెప్రసీ కేసులు గుర్తింపు. వ్యాధిగ్రస్తులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా చికిత్స, పింఛన్లు అందజేయడం జరుగుతోంది.



ప్రధాన సమావేశంలో పాల్గొన్నవారు:
డిఎంహెచ్వో డా.ఎం.సుహాసిని
జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.రమాదేవి
డిప్యూటీ డీఎంహెచ్వో డా.జె. ఇందుమతి
డా.పి.నవీన్, డా.స్నేహ సమీరా
వివిధ శాఖల జిల్లా అధికారులు
జిల్లా కలెక్టర్ వ్యాఖ్య :
వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి, లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి వైద్య సహాయం అందించడం అత్యవసరం.

# భూమాత రక్షణ వలన రైతులకు లాభాలు

## - ఏవో శివశంకర్





**ఎమ్మిగనూరు, నవంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్):** మండలంలోని ఏనుగుబాల, దైవందిన్నే గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది ఇందులో భాగంగా రైతులకు భూమాత రక్షణ కమిటీ గురించి మండల వ్యవసాయ అధికారి శివశంకర్ వివరించడమైనది ఇందులో ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడటం విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం దీనివల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా దిగుబడి చాలా వరకు తగ్గిపోతుంది మరియు విలేజ్ కమిటీలో ఎవరెవరు సభ్యులు ఉంటారు వాటి గురించి వివరించి ఇక్కడ గ్రూపులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది..రైతులందరికీ న్యాచురల్ ఫార్మింగ్ మీద అవగాహన కల్పిదమయినది ఈ కార్యక్రమానికి ఏఈవోలు నరసింహ,వినోద్,రసూల్ గ్రామ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# న్యూ హెూప్ నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహెూత్సవం వైభవంగా





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామంలో న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ.పి.ప్రభుదాస్,రూత్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో న్యూ హెూప్ నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహెూత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహెూత్సవానికి ముఖ్య అతిథు లుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై, ప్రార్థనా మందిరాన్ని ప్రతిష్ఠించి విశ్వాసులను ఆశీర్వదించారు.
కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, గ్రామంలోని పార్టీ నాయకులు, విశ్వాసులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ పవిత్ర వేడుకను విజయవంతం చేశారు.

# హక్కులు సాధించుకుని, యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుంటాం

### యాదవ సంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**కోరుట్ల, నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులు సాధించుకుని, యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం కోరుట్ల మండలం సర్వరాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు అరికంటి సాగర్ యాదవ్, కల్లూరి దేవయ్య యాదవ్, అలిశెట్టి భుచ్చి రాములు యాదవ్, భూపతి, గంగాధర్ యాదవ్, పోడేళ్ల రాజ మల్లయ్య యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం సర్వరాజ్ పల్లె గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 36 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించి, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బీనవేణి మల్లేష్ యాదవ్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో సర్వరాజ్ పల్లె గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు బైరి రాజు, జీల కనకయ్య, నక్క రమేష్, సంఘ రవి, తాలూక రాజేశం నక్క శ్రీను, సంఘ గంగ మల్లయ్య, బైరి వెంకటి, రాజన్న, మహేష్ సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో 'భరోసా' కార్యక్రమం

### హాజరైన మేడిపెల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి





**కోరుట్ల, నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భరోసా కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా భరోసా సెంటర్ ప్రతినిధులు పిల్లలు, విద్యార్థులు, మహిళలపై జరిగే అత్యాచారాల గురించి, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సోషల్ మీడియా ద్వారా జరుగు నేరాల గురించి, సైబర్ క్రైమ్ నేరాల గురించి, పోక్సో చట్టం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడిపల్లి మండల ఎస్సై ఎం.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి జీవితంలో బాగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ నిర్వాహకులు ప్రతిభ, అనూష, ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 15 కోట్ల ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భూమి పూజ ఘనంగా







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 11: (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల ప్రోత్సాహక దూరదృష్టితో రాష్ట్రవ్యాప్తంగా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని జయంతిపురం గ్రామంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగాజరిగింది.
ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఆర్డీవో బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు. శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ,"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమల విస్తరణకు రాష్ట్రం వేగంగా పునాదులు వేస్తోంది. జయంతిపురంలో ప్రారంభ మవుతున్న ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, జగ్గయ్యపేటను పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేయడంలో మైలురాయిగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీసరలో పూర్ణచంద్రరావు కుటుంబానికి 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు

### తెదేపా సభ్యత్వ ఇన్సూరెన్స్ పథకం కింద మంజూరు -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతులమీదుగా అందజేత



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మంగళవారంకీసర గ్రామానికి చెందిన ఆకుల పూర్ణచంద్రరావు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటనపై ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీ ఇన్సూరెన్స్ పథకంలో చేరిన పూర్ణచంద్ర రావు కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం అందజేశారు.తెదేపా నేతలు, కార్యకర్తల సమక్షంలో సౌమ్య కీసర గ్రామంలోని ఆకుల కుటుంబ స్వగృహానికి వెళ్లి, పూర్ణచంద్ర రావు కుమారుడు ఆకుల గోపికృష్ణ చేతులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సౌమ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ ప్రజా సేవా ధ్యేయంతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుంది. సభ్యుల సంక్షేమం కోసం పార్టీ అన్ని స్థాయిల్లో కృషి చేస్తుంది. ఈ ఆర్థిక సాయం పూర్ణచంద్రరావు కుటుంబానికి జీవనాధారంగా ఉపయోగపడాలి" అనిఅన్నారు.
ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మండల కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్ వల్లే పరిశ్రమల విస్తరణ

### రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తో 5 వేల మందికి ఉపాధి అవకాశాలు

### 3 వేల కోట్ల పెట్టుబడితో మెక్సికో తర్వాత రెండవ అతిపెద్ద పానీయాల ఉత్పత్తి యూనిట్ అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తున్న నారా చంద్రబాబు ప్రభుత్వం మంత్రి టీజీ భరత్ టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్" విధానాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు.మంగళవారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లిలో రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న పానీయాల ఉత్పత్తి యూనిట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుండి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిలయన్స్ పానీయాల ఉత్పత్తి యూనిట్ మెక్సికో తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద యూనిట్‌గా నిలుస్తుంది. రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతోంది. కేవలం ఐదు నెలల్లో పనులు పూర్తి చేయనున్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం, అని తెలిపారు.మంత్రి టీజీ భరత్ తెలిపారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ప్రతి జిల్లాలో ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలను సమీకరించి స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే కర్నూలు ఎయిర్‌పోర్టులో పైలట్ల శిక్షణ కోసం ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా సిగాచి కెమికల్స్, సెమీ కండక్టర్, అగస్త్య సోలార్ ప్రాజెక్టులు వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రంలోకి వస్తున్నాయని చెప్పారు. ఓర్వకల్లులో రూ.23 వేల కోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమ, రూ.7 వేల కోట్లతో అగస్త్య సోలార్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. దుబాయ్, సింగపూర్‌ల మాదిరిగా స్థిరమైన ప్రభుత్వం ఉంటే మరిన్ని పరిశ్రమలు వస్తాయి. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతూకంగా నడిపిస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, అని మంత్రి పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో మొత్తం 6 ప్రాజెక్టులు, 3 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి సమక్షంలో శంకుస్థాపన జరిగింది. రిలయన్స్ యూనిట్ కోసం 36.56 ఎకరాలు కేటాయించాం. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా 5,200 మందికి ఉపాధి లభిస్తుంది, అని వివరించారు.
ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ
2014లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దారు. ఆసియాలోనే అతిపెద్ద సోలార్ పార్క్, ఎయిర్‌పోర్ట్, డీఆర్‌డీఓ, జైరాజ్ స్టీల్ ప్లాంట్‌లను తీసుకురావడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు దిశల్లో ముందుకు సాగుతోంది, అన్నారు.ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. దేశానికే కాక ప్రపంచానికే తలమానికంగా ఇక్కడ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది," అని తెలిపారు.కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, రిలయన్స్ వైస్ ప్రెసిడెంట్లు అర్పన్ బసు, కిషన్, పారిశ్రామికవేత్త సుబ్బారెడ్డి, పబ్లిక్ అఫైర్స్ కమ్యూనికేషన్ సౌత్ దామోదర్ రావు, ఇతర కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# ప్రైమ్ హాస్పిటల్ లో రిహాబిలిటేషన్ కేంద్రం ప్రారంభం

**నంద్యాలలో ప్రథమంగా ఏర్పాటు చేసిన రిహాబిలిటేషన్ (పునరావాస)కేంద్రం**

**ఏర్పాటుచేసిన డాక్టర్ నాగరాజా రెడ్డి(అనస్తీసియా), డాక్టర్ భారతి(న్యూరాలజిస్ట్).**

**ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు**

**చికిత్సల తరువాత పూర్తిస్థాయిలో సాధారణ జీవనానికి ఈ కేంద్రం ఒక వరం: డాక్టర్ రవి కృష్ణ**







**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాలలో సలీం నగర్ ప్రాంతంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ సమీపంలో ఉన్న ప్రైమ్ హాస్పిటల్ లో ప్రముఖ అత్యవసర చికిత్స నిపుణులు డాక్టర్ డి.న్.రాజారెడ్డి, ప్రముఖ న్యూరాలజీ నిపుణురాలు డాక్టర్ భారతీ రెడ్డి ఏర్పాటుచేసిన పూర్తిస్థాయి రిహాబిలిటేషన్ సెంటర్ ( చికిత్స తర్వాత పునరావాస కేంద్రం) మంగళవారం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.న్.రాజారెడ్డి,ప్రముఖ న్యూరాలజీ నిపుణురాలు డాక్టర్ భారతీ రెడ్డి మాట్లాడుతూ పక్షవాతం,మూత్రపిండ, గుండె,ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారికి,ప్రమాదాలలో ఎముక విరిగిన వారికి,వృద్ధులు,పిల్లలలో నరాల సమస్యలు ఉన్న వారు,తిరిగి సాధారణ జీవనాన్ని గడపడానికి ఈ కేంద్రం ఉపకరిస్తుందన్నారు. రోగులకు పూర్తిస్థాయిలో రిహాబిలిటేషన్ ( పునరావాస) కోసం ఈ కేంద్రంలో ఖరీదైన అత్యంత ఆధునిక పరికరాలు నగరాలకు దీటుగా నంద్యాలలో ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ కేంద్రంలో చికిత్స తర్వాత స్వతంత్ర జీవనశైలి సాధ్యం అవుతుందని,మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని,జీవిత నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఈ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూపునరావాసం అంటే రోగి తిరిగి తన సాధారణ జీవితానికి చేరుకునే మార్గమని,వ్యాధి, గాయం లేదా శస్త్రచికిత్స తర్వాత శరీర పనితీరును తిరిగి సాధించడానికి,రోజువారీ కార్యకలాపాలను స్వతంత్రంగా చేయడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి,తిరిగి ఆసుపత్రిలో చేరే అవకాశాన్ని తగ్గించడానికి,కుటుంబం మరియు సమాజంలో రోగి స్థానం పునరుద్ధరించడానికి దోహదపడుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పట్టణ వైద్యులు రాకేష్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,అనిల్ కుమార్,శ్రీనివాసరావు,సోమశేఖర్ రెడ్డి,నెట్ల మహేశ్వరరెడ్డి,రవికాంత్ రెడ్డి, నర్మద,కల్పన,మాధవి, నెట్ల శిల్పా తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన రంగంలో మైలురాయి

**కర్నూలు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ప్రారంభం**

**పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన రాష్ట్రానికి కొత్త గగనతలం తెరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)** పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఆంధ్రప్రదేశ్ మరో అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కె. అచ్చెన్నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు. విమానయాన నైపుణ్యాలకు కర్నూలు హబ్‌గామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం, ఆకర్షణీయ పాలసీలను అమలు చేస్తున్నదని తెలిపారు. మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పడుతున్న ఈ సంస్థ డిజిసిఏ ఆమోదిత కోర్సులు కమర్షియల్ పైలట్ లైసెన్స్, ప్రైవేట్ పైలట్ లైసెన్స్, మల్టీ ఇంజిన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్‌లలో శిక్షణ అందించనుంది. మొదటి దశలో రూ. 100 కోట్లతో రెండు ఎకరాల్లో నిర్మాణం జరుగుతోందని, 100 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉపాధి లభించనున్నదని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి కానున్నాయి. ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ ఈ సంస్థ రాష్ట్ర విమానయాన రంగాభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ కశ్యప్, డా. వేణుగోపాల్, విద్యా సాగర్, ప్రవీణ్ రెడ్డి, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకం

**మహనీయుల ఆచరణ విద్యార్థులకు స్ఫూర్తి కావాలి మంత్రి టి.జి. భరత్**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)** దేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ డా. అబుల్ కలాం ఆజాద్ లాంటి మహనీయుల జీవితాలు విద్యార్థులకు ప్రేరణ కావాలి. ఆయన విద్యా రంగంలో సైన్స్, టెక్నాలజీ ప్రాముఖ్యతను దేశానికి తెలియజేశారు. యుజిసి, ఐఐటీ, ఐఐఎంల స్థాపనలో ఆయన కీలక పాత్ర వహించారు అని పేర్కొన్నారు.
ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తోంది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి తాను కోటి రూపాయలు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నాను. జిల్లాకు రూ. 10 వేల కోట్ల విలువైన పరిశ్రమలు వస్తున్నాయి. విద్యార్థులు బాగా చదివితే స్థానికంగానే ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుంది అని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూమైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. జిల్లాలో 3.25 లక్షల మైనారిటీలు నివసిస్తున్నారు. విద్య, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు అమల్లో ఉన్నాయి అని తెలిపారు. ఆమె వివరించిన ప్రకారంపోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్: 4,473 మంది విద్యార్థులకు రూ. 85 లక్షలు మంజూరు. మౌలిక వసతులు: 4 మసీదులకు రూ. 1.13 కోట్లు, 4 చర్చిలకు రూ. 1.37 కోట్లు.
ఇమాంలు, మౌజంలు, పాస్టర్లకు రూ. 3.15 కోట్లు.
జనవికాస్ ప్రాజెక్టుల కింద ఐటీఐ కాలేజ్, బాలికల/బాలుర వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. జిల్లాలో అక్షరాస్యత శాతం 56% మాత్రమే ఉంది. తల్లిదండ్రులు పిల్లలను చదివించడంలో వెనకడుగు వేయకూడదు అని కలెక్టర్ సూచించారు. కర్నూలులో రిలయన్స్ సహా పలు సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. రాబోయే 4%-%5 ఏళ్లలో జిల్లా విస్తృత అభివృద్ధి సాధించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.
జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో, విద్యా రంగంలో చూపిన కృషిని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ శాఖ అధికారి సబిహా పర్వీన్, హజ్ కమిటీ సభ్యుడు మన్సూర్ అలీ ఖాన్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హమీద్, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు ఇబ్రహీం, సెక్రటరీ రబ్బాని, జనసేన నాయకుడు హర్షద్, సీనియర్ అడ్వకేట్ జహంగీర్, పాస్టర్లు హెవిలియన్ బాబు, సి. జేమ్స్, ప్రధానమంత్రి 15 పాయింట్ల ప్రోగ్రాం సభ్యులు మహమ్మద్ పీర్, యాకూబ్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లో అద్భుత విజయం - తిరుమలగిరి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన శ్రీ నిత్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం తిరుమలగిరి గ్రామానికి చెందిన పోతురాజు వసంతరావు కుమార్తె శ్రీ నిత్య నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచి, %A% కేటగిరీ కింద ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించారు. ఈ సందర్భంగా ఆమె జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఉదయభాను శ్రీ నిత్యకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్థానిక జనసేన నాయకులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని శ్రీ నిత్యను ఘనంగా సత్కరించారు.

# ఆదర్శప్రాయుడు మౌలానా ఆజాద్

**ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ -ఆల్ మేవా సంఘం**



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** భావితరాలకు మౌలానా ఆజాద్ ఆదర్శప్రాయుడని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రజలు తెలిపారు. మంగళవారం ఉదయం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతినిధులు షేక్ షా వలి ఫారుక్,మహబూబ్ బాషా ,జిలాన్, జాకీర్, ఇమ్రాన్ ,అన్వర్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశ తొలివిద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. దేశానికి ఆయన చేసిన అమూల్యమైన కృషికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు మరణాంతరం 1992లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని గుర్తు చేశారు. ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవం గాను ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలలో మైనార్టీల సంక్షేమ దినోత్సవంగాను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆజాద్ రూపొందించి అమలు చేసిన విద్యావ్యవస్థ మార్గదర్శక సూత్రాలను పూర్తిస్థాయిలో అమలు చేసుకోవాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఆధారపడి ఉందన్నారు.

# ఘనంగా మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**







**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా. జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వారి 138వ జయంతి వేడుకలను, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు.

### ముస్లింల ఐక్యత కోసం మౌలానా కృషి

ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు.

### జాతి వివక్షతను వ్యతిరేకించారు

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### ఆజాద్ సేవలు స్ఫూర్తి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మొదటి విద్యా శాఖ మంత్రిగా ఆయన పని చేశారని, ఆజాద్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులందరూ చదువుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన టీచర్లను ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రశంసా పాత్రలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం పెద్దలు షకిల్ షఫీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఓర్వకల్లు మండలంలో కొత్త పరిశ్రమల ఆవిష్కరణ 2800 మందికి ఉపాధి అవకాశాలు



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం,ఓర్వకల్లు మండలం,గుట్టపాడు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న "సిగాచి- ఫార్మా" ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు ఆర్పిఎస్- ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్, శాఖ మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్ తో కలిసి పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పథకాలతో పాటు రాష్ట్ర సంపదను పెంచడానికి విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల వల్ల దాదాపు 2800 మందికి ఉపాధి అవకాశాలు లభించనుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల కన్వీనర్ బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# “ఆ పసిప్రాణాలకు దిక్కెవరు” వార్తకు స్పందన





ఆ పసి ప్రాణాలకు దిక్కెవరు

ప్రమాదకరంగా కంచెలేని ట్రాన్స్ఫార్మర్లు

చోద్యం చూస్తున్న అపార్ట్మెంట్ నిర్వాహకులు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులు

ప్రజారిపబ్లిక్ ఎఫెక్ట్

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** “ఆ పసి ప్రాణాలు దిక్కెవరు” అంటూ గత గురువారం “రిపబ్లిక్” దినపత్రికలో వచ్చిన కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు స్పందించారు. ఈ సంఘటనపై సదరు ఎం ఈ ఓ ను మారుతి నగర్ లో నున్న ప్రైమరీ కిడ్స్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి కంచె ఏర్పాటు చేయాలని డీఈవో ఆదేశించారు. స్కూల్ మెయిన్ గేట్ వద్దనున్న ట్రాన్స్ఫార్మర్ కు చుట్టూ నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తుతో మూడు ప్రక్కల ఒక్కోవైపు 8 అడుగుల నుంచి 9 అడుగులు పొడవుతో ఇలా మూడు ప్రక్కల ట్రాన్స్ఫార్మర్ కు కంచెను ఏర్పాటు చేశారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఏర్పాటుచేసిన కంచె ఖర్చు దాదాపు రూ. 30 వేలు అయిందని స్కూల్ యాజమాన్యం తెలిపారు. అందులో భాగంగా డీఈవో ఆదేశాల మేరకు ఎంఈఓ సూచనల మేరకు స్కూల్ యాజమాన్యం భవిష్యత్తులో స్కూలు పిల్లలకు ఎలాంటి ప్రమాదము జరగకుండా జాగ్రత్తలు తీసుకొని కంచెను ఏర్పాటు చేశారు.

## పర్యాటకరంగ అభివృద్ధికి స్థలాల పరిశీలన

### జిల్లా కలెక్టర్ జి రాజకుమారి





**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికు అనువైన ప్రాంతాలను గుర్తిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం మండలంలోని సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనువైన ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించే క్రమంలో భాగంగా సుమారు 49 ఎకరాల స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సున్నిపెంట శ్రీశైలం సమీప ప్రాంతం కావడంతో, ఇక్కడ పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలించిన 49 ఎకరాల స్థలంలో హోటళ్లు, రిసార్టులు, పార్కులు, పర్యాటక సదుపాయాలు, సాంస్కృతిక కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో పర్యాటక వసతులు విస్తరించడం ద్వారా భక్తులు, పర్యాటకులకు మరింత సౌకర్యాలు లభించడంతోపాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. పర్యాటక అభివృద్ధి కేవలం ఆర్థిక పరంగా కాకుండా, సామాజిక, సాంస్కృతిక ప్రగతికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, టూరిజం శాఖ అధికారులు, తహసీల్దార్, తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

### ప్రధమ భారత విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళి.

### లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్ సహకారంతో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు




**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** మంగళవారం భారత దేశ ప్రధమ విద్యామంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్ లు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ల జోన్ చైర్మన్ నిజాముద్దీన్ సౌజన్యంతో ఇద్దరు పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందజేశారు. విద్యార్థుల తరపున వారి తండ్రులు నగదు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ప్రధమ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్యం తర్వాత దేశంలో విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, విద్యార్థుల తండ్రులు మధు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అన్న సత్రం కు ధర్మకర్తల మండలి నియామకానికి ఆహ్వానం..

**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలోని శ్రీ కౌకుంట్ల లక్ష్మయ్య గంద్రకోట సుబ్బమ్మ అన్న సత్రం (శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం) దేవస్థానం కు ధర్మకర్తల పదవీకాలం నూతన ధర్మకర్తల నియామకం నకై రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ధర్మకర్తల మండలి దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కార్యనిర్వహణ అధికారి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను 15 రోజులలోపు జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం రైతునగరం నందు సమర్పించవలసిందిగా వారు తెలిపారు.౦

## ఏసీబీ వలలో డోన్ డిప్యూటీ తహశీల్దార్

### 35 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబాటు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)** రైతు నుండి లంచంతీసుకుంటుండగా డోన్ తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ సునీల్ రాజును ఏసీబీ అధికారులు మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం భూసంబంధిత సమస్య పరిష్కారం కోసం ఓ రైతు నుండి రూ.35,000 లంచం కోరినట్లు సమాచారం. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలపడంతో, వారు ముందస్తుగా వల వేసి సునీల్ రాజును లంచం తీసుకుంటున్న క్షణంలోనే అదుపులోకి తీసుకున్నారు. అధికారులు సునీల్ రాజు వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకుని, అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో విస్తృత సోదాలు జరిపారు. అనంతరం సునీల్ రాజును అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనతో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందిలో అలజడి నెలకొంది. పట్టణంలోని ఇతర శాఖల్లోనూ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాభివృద్ధికి మౌలానా సేవలు చిరస్మరణీయం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 11)** భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మౌలానా ఆజాద్ జన్మదినం నవంబర్ 11న ప్రతి సంవత్సరం మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలపాటు దేశ విద్యారంగాన్ని నడిపిన ఆయన, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు అని అన్నారు. విద్య ద్వారా మానవాభివృద్ధి సాధ్యమని, చదువే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని కమిషనర్ తెలిపారు. ఆజాద్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జివి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డీసీపీ వెంకటరమణ, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం కావాలి

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్





**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** భారత దేశ అభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యామంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మంగళవారం నంద్యాల పట్టణంలోని మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో మైనారిటీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో తమ ఆలోచనా దృఢత, విద్యా అభివృద్ధిపై నున్న దృష్టితో దేశానికి అజరామరమైన సేవలు అందించారన్నారు. ఆయన ‘అల్ హిలాల్’ అనే దినపత్రిక ద్వారా స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపారని వివరించారు. ముఖ్యంగా యువతలో పోరాట స్ఫూర్తిని పెంపొందించి, దేశభక్తి భావనను రగిలించారని పేర్కొన్నారు. విద్య కేవలం వ్యక్తిగత ఎదుగుదలకే పరిమితం కాదని... అది సమాజ అభివృద్ధికి మార్గదర్శకం. అవుతుందన్నారు. చదువుకున్న యువత సమాజం కోసం, దేశం కోసం పనిచేసినప్పుడే విద్య యొక్క అసలు ప్రయోజనం నెరవేరుతుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జెసి సూచించారు. ఐకమత్యం, సమన్వయం, సత్సంకల్పం అనే విలువలతో ముందుకు సాగితేనే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించగలదన్నారు. మౌలానా ఆజాద్ గారి జీవితంలో ఉన్న నిబద్ధత, త్యాగం, సేవాభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలన్నారు. ఆయన చూపిన విద్యా దారిలో నడుస్తూ మనమంతా సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మౌలానా ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముస్లిం మైనారిటీ డైరెక్టర్ ఖలీల్, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## శ్రీశైలంలో 4 స్టార్ హోటల్ భవన నిర్మాణానికి భూమి పూజ

### 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హోటల్ నిర్మాణం






**నంద్యాల బ్యూరో, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా 4 స్టార్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ పి. రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు, శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ వ్యవస్థాపకులు రామస్వామి వెంకటరమణ, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ శ్రీశైలంలో భక్తుల అవసరాలకు అనుగుణంగా స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగానే రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించబోయే 4 స్టార్ హోటల్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. దాదాపు 1.5 ఎకరాల స్థలాన్ని 33 సంవత్సరాల లీజుకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్‌కు కేటాయిస్తున్నామన్నారు. హోటల్ నిర్మాణానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం లీజుకు స్థలం కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర గ్రూప్ శ్రీశైలంలో హోటల్ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని మంత్రి అన్నారు. 18 నెలల కాల పరిమితిలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ హోటల్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం కేవలం వ్యాపార దృక్పథంలో చూడడం లేదని స్థానిక యువతకు ఉపాధి, పర్యాటక రంగానికి ఉత్సాహం, శ్రీశైలం అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ శ్రీశైలం కేవలం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, పర్యాటక అభివృద్ధికి కేంద్రబిందువుగా మారే సామర్థ్యం కలిగిన ప్రాంతమన్నారు. 4 స్టార్ హోటల్ భవన నిర్మాణం పూర్తయితే భక్తులు పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, 1,200 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనుందన్నారు. అనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓర్వకల్లు మండలంలో రూ.3,000 కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ శంకుస్థాపన

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నాడు,ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లెలో రూ.3,000 కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ శంకుస్థాపనను సీఎం నారా చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. పాణ్యం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఏ సిరి వివిధ శాఖల అధికారులు రియలెన్స్ కంపెనీ యాజమాన్యం మండల కన్వీనర్ బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టిన మహిళ



**మల్లాపూర్ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన ఇనుగుర్తి సరిత అనే మహిళ ఈ రోజు గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్షకు బైఠాయించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ తనను ఇదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన మాజీ యంపిటిసి గడ్డం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి అతను చెప్పినట్టు వినడం లేదని వి.ఓ.ఎ పదవి నుండి తొలగించాడని మరియు ఇప్పుడు కూడా తను చెప్పినట్టు నడుచుకుంటేనే నాకు మళ్ళీ వి.ఓ.ఎ పదవి ఇప్పిస్తానని నన్ను మానసికంగా శారీరకంగా కూడా చాలా ఇబ్బంది పెడుతున్నాడని, ప్రభుత్వంలోని పెద్దలు, స్పందించి న్యాయం చేయాలని లేకుంటే నాకు నా పిల్లలకు చావోక్కటే మార్గమని గాంధీ విగ్రహం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతు బీమా చెక్కు అందజేత



**మల్లాపూర్ నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
రాఘవపేట గ్రామంలో ఇటీవల చనిపోయిన బొల్లె లక్ష్మి కుటుంబానికి అండగా ప్రభుత్వం ఇచ్చిన రైతు బీమా ఐదు లక్షల చెక్కును ఆమె భర్త బొల్లె ఎర్రన్నకు చెక్కును అందజేసిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాజుల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య , పుష్పలత వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సిర్పూర్ మాజీ సర్పంచ్ బాపురెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, తోట లక్ష్మారెడ్డి, మాదం గంగాధర్, దాసరి లింగయ్య, కేలేటి రాజన్న, మాజీ సర్పంచ్ శివప్రసాద్, నత్తి రాము, పడాల బుచ్చన్న మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్

# జీవితం ఆదర్శనీయం

### -అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**
అబుల్ కలాం 137ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ నగేష్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికిబాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని చెప్పారు. కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

### 70 వేల 100 మెట్రిక్ట్ అన్నలు ధాన్యం కొనుగోలు -అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ మండలం పాతూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం ఆకస్మికం గా సందర్శించారు ఈ సందర్బంగా కలెక్టర్... కేంద్రం లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి... ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారుసరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని.. వాతావరణ ప్రతికూల ప్రభావం వలన .వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు 70 వేల 100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు ఈ పరిశీలన లో అదనపు కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు

## పోసానిపేట గ్రామ శివారులో

# లారీ ఢీకొని యువకుని మృతి





**కోరుట్ల, నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట శివారులో లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై తాండ్రియాల్ వైపు నుండి పోసానిపేట వైపుకు వస్తుండగా, ఎదురుగా వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో జవిడి రఘుపతి రెడ్డి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు చిన్న వయసు కావడంతో బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి. అతి వేగంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదానికి కారణమైన కృష్ణా జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ భూక్యా కిషోర్ నాయక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా దీపోత్సవం



**కోరుట్ల, నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానములో కార్తీక మాసం సంధర్బంగా సోమవారం సాయంత్రం అర్చకులు ఉద్దంటీ శ్రీకాంత్, శ్రీధర్ నేతృత్వంలో దీపోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజీ రాజయ్య, అన్నం హరీష్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# దేశానికి రక్షణ నిలిచే మహిళలకు

## మంచి చదువు ఉండాలని ఇటిక్యాల్ మోడల్ స్కూల్ లో

### -జగిత్యాల జిల్లా ప్రొటెక్షన్ అధికారి సురేష్



**రాయికల్ పట్టణం,నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల మీద అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ మాట్లాడుతూ కులాలు మతాలకు అతీతంగా మహిళలు మొన్న పాకిస్తాన్పై ఆపరేషన్ సింధుర్లో ఇద్దరు మహిళలు పాకిస్తాన్పై బాంబులతో దాడి చేసి మన దేశానికి రక్షణగా నిలిచి భారతదేశం గర్వించదగ్గ ఆ రోజు మీరే భారతదేశంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్తున్నారని చదువులో ముందుండి ఎంతోమంది ఐఏఎస్ అధికారులు ఐపీఎస్ లో సామాన్య కుటుంబం నుండి వచ్చిన వారే ఎక్కువ అందుకే మహిళలు ఎ%శీ%త ముందుకు పోయినా దేశానికి వారే రక్షణని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లూరి సంతోష్ కుమార్ సీపీడీఓ ఎ మమత జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్,సోషల్ వర్కర్ గంగాధర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోయిస్టుల మృతి -రూ.8 లక్షల రివార్డు ఉన్న బుచ్చన్న మరణం

**చర్లనవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్క్ దండకారణ్యంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టుతో సహా మోస్ట్ వాంటెడ్ పాపారావు భార్య ఊర్మిళతోపాటు మద్దేడు ఏరియా కమిటీ కమాండర్, రూ.8 లక్షల రివార్డు గల బుచ్చన్న ఉన్నారు. జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం ఆధారంగా బీజాపూర్, దంతెవాడ జిల్లాల డీఆర్జీ బలగాలు, ఎస్టీఎఫ్ సంయుక్త బృందం శోధన ఆపరేషన్‌ను ముమ్మరం చేశాయి. మంగళవారం ఉదయం 10.00 గంటల నుంచి భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య అడపాదడపా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. పరారీలో ఉన్న ఇతర మావోయిస్టు క్యాడర్‌లను చుట్టుముట్టడానికి సిబ్బంది పోరాడుతున్నారని చెప్పారు.

# అమ్మాయిల జోలికి వస్తే జైలు శిక్ష ఖాయం

**షీ టీం అనేది మహిళల సంరక్షణకే**
**అమ్మాయిలు మీతో మాట్లాడినా మీరు అమ్మాయిలతో మాట్లాడిన రిస్క్ అబ్బాయిలకే**
**తాండూర్ డీ. ఎస్పీ. బాలకృష్ణారెడ్డి**




**తాండూర్.. నవంబర్ 11( రిపబ్లిక్ న్యూస్ ).** షీ టీం అనేది మహిళల రక్షణ కొరకే అని తాండూర్ డీ. ఎస్పీ. బాలకృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం తాండూర్ మండలం కరణ్ కోట్ లోని సీసీఐ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన షీ టీం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాండూర్ డీఎస్పీ హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి 100 సంవత్సరాల వయస్సు గల అమ్మాయిలను, స్త్రీలను ఎవరైనా మాటలద్వారా, ఫోన్ ద్వారా, సైగల ద్వారా, మేసేజ్ ల ద్వారా, వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఏదైనా సామాజిక మాధ్యమాల ద్వారా ఎటువంటి ఇబ్బంది కలిగించినా షీ టీం కు ఫిర్యాదు చేయవచ్చని డీయస్పి తెలిపాడు. మరియు ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరు గోప్యంగా ఉంచుతామని ఎవరూ కూడా పోలీస్ స్టేషన్ కు రావలసిన అవసరం లేదని అదేవిధంగా ఎవరు కూడా తమ తమ ఫోటోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయరాదనీ ఏ లింక్ ను కూడా ఓపెన్ చేయరాదనీ బస్టాండ్ లో, రైల్వేస్టేషన్ లో బజార్లలో, దేవాలయాలలో ఎక్కడైనా సరే అమ్మాయిలకు ఇబ్బందులు కలిగిస్తే వారి పైనా పోక్సో కేసు నమోదు చేస్తామని, ఎవరికైన 19 సంవత్సరాల లోపు వివాహాలు చేస్తే 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నాడు. పోక్సో కేసు నమోదైతే ఎవరికి కూడా ఉద్యోగాలు రావని కావున చెడు దారులు పోకుండా మీ ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మంచిగా చదువుకుని జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరినాడు. షీ టీం వారు అన్ని ప్రదేశాల్లో సివిల్ డ్రెస్ లో ఉంటారని కావున జాగ్రత్తగా ఉండాలని ఇంకో ముఖ్య విషయం గుర్తుపెట్టుకోండి ఎవరూ కూడా తెలియని వారితో చాటింగ్ మరియు ఫొటోస్ షేర్ చేయకండి ఇది మంచిది కాదు. మీరు మోసపోవడం తప్పదు. కావున అందరూ జాగ్రత్తగా మెలగండి అని తాండూర్ డీ. ఎస్పీ. బాలకృష్ణా రెడ్డి అన్నాడు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ ఎస్సై వినోద్ మరియు షీ టీం ఇంచార్జ శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రత చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు

**-పోలీసు జాగిలాలు, బాంబ్ డిస్పోజల్ టీం తో ప్రత్యేక తనిఖీలు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**



**రాయికల్ పట్టణం, నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపధ్యంలో జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు...జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు.


## ఈ నెల 14న జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో మేగా జాబ్ మేళా






**రాయికల్ పట్టణం, నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో ఎంతో మా%శీ%ది చదివినా చదువులకు ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వారికి జగిత్యాల లో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు హైదరాబాద్ ప్రముఖ ఎలక్ట్రానిక్ మొబైల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలువున్నాయి అని సంజయ్ కుమార్ మెగా జాబ్ మేళా పోస్టర్ను విడుదల చేసిన సందర్భంలో అన్నారు ఈ నెల 14న పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సెలక్షన్ ఉంటుందని కోఆర్డినేటర్ రాయికల్ తుమ్మల సదాశివరెడ్డి నాని తెలిపారు జీతము 18, 271 రూపాయలు ఉచిత బస్సు భోజనం, పనిచేసే సమయాలు మూడు సిఫ్టులు ఎనిమిది గంటలకు ఒక షిఫ్ట్ మారుతుందని విద్యార్హతలు పదవ తరగతి పాస్ అయి ఉండాలి ఇంటర్వ్యూకు హాజరై అభ్యర్థులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు పదవ తరగతి మెమో పాన్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లు తీసుకురావాలి అని సదాశివరెడ్డి తెలిపారు వారంకు ఒక రోజు సెలవు ఉండును సెలెక్ట్ అయిన వారు ఈనెల 17న జాయినింగ్ కావాలని మన జగిత్యాల నియోజకవర్గంలో ఎంతోమంది నిరుద్యోగ యువతులు ఉన్నారని మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని సదాశివరెడ్డి కోరారు

## అయిలాపూర్ లో ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**కోరుట్ల, నవంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన కుడుముల ప్రశాంత్ (వయసు 33 సంవత్సరాలు) ఉరి వేసుకుని చనిపోయినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. గంగపుత్ర కులానికి చెందిన కుడుముల ప్రశాంత్ చదువు పూర్తి చేసుకుని, గత కొద్ది రోజులుగా ఇంటి వద్ద ఉంటూ తన తండ్రికి చేపలు పట్టడంలో చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చాడు. అతనికి గత రెండు సంవత్సరాల నుండి మానసిక స్థితి సరిగా లేకపోవడం వల్ల తగు వైద్యం చేయిస్తూ ఉండగా, మంగళవారం ఉదయం ప్రశాంత్ తల్లిదండ్రులు వాళ్ళ బంధువు చనిపోయాడని భీంగల్ వెళ్లి తిరిగి వచ్చేసరికి కుడుముల ప్రశాంత్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి తండ్రి కుడుముల శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# జగన్నాథ్పూర్ లో బాల్య వివాహం లేని భారతదేశము చూడాలని ప్రతిజ్ఞ

**-జగిత్యాల జిల్లా సిపిడిఓ ఏ మమత**






**రాయికల్ పట్టణం, నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలము జగన్నాథ్ పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ మోడల్ స్కూల్లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించరు
జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమతా మేడం జగన్నాథ్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి బాల్యా వివాహంలా పై అవగాహన కల్పించడం జరిగింది అలాగే పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలువర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, మహిళల కోసం 181 సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విలేజ్ స్పెషల్ ఆఫీసర్ వి పి ప్రసాద్ బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ మరియు గంగాధర్, ఇటిక్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్,టీచర్స్ మరియు అంగన్వాడి టీచర్స్, గ్రామ పెద్దలు పెందూర్ సుధాకర్ పటేల్,ఆత్రం సచిన్ రాజ్,పెందూర్ మారుతి,ఆత్రం బిర్సావ్,పరచా శంకర్,ఆత్రం గంగారాం,మహదు,గెడం మల్కుసిదం సోము,అనక దేవరావ్, పంద్రం రాజేష్, మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎల్లిపాక రాజశ్రీ సిఎంఆర్ లో ఎంబిబిఎస్ సీటు సాధించినా రాయికల్ విశ్వశాంతి స్కూల్ కు ఒక గర్వకారణం

**-విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్**





**రాయికల్ పట్టణం,నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివిన ఎల్లిపాక రాజశ్రీ రామాజిపేట్ తన చిరకాల స్వప్నమైన ఎం బి బీ స్ సీటును సాధించి పుట్టిన ఊరుకు,తన కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు ఎనలేని కీర్తిని తెచ్చింది. కేటగిరి-ఏ లో సీఎంర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాదులో జాయిన్ అయి
వైట్ కోట్ సెర్మనీని ముగించుకొని రాయికల్ వచ్చి తను నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విశ్వశాంతి హై స్కూల్ మేనేజ్మెంట్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించబడిందిపాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ రాజశ్రీ తను చిన్నప్పటినుండే చదువులో ఎంతో శ్రద్ధతో, పట్టుదలతో ఒక నిర్దిష్టమైన గోల్ ని ఏర్పరచుకొని రాణించేది అని తెలిపారు.
రాజశ్రీ తను ఈ సీటు సాధించడంలో తనకు విద్యను అందించిన ఉపాధ్యాయులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ వల్లనే సాధ్యం అయిందని అలాగే తన 4వ తరగతిలోనే పాఠశాల ప్రిన్సిపల్ తన లక్ష్యాన్ని చెప్పి మరీ సాధించినట్టు తెలపడం జరిగింది. అలాగే ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులతో తన అనుభవాలను మరియు తను సీటు సాధించిన క్రమంలో కష్టపడిన విధానాన్ని వారికి వివరించి వారిలో ఎంతో స్ఫూర్తిని నింపింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత , విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్ ,షారు ,అప్సర్, రజిత, సంజన ,ఇందుజ ,మంజుల, శ్రీజ, సౌజన్య ,కవిత ,మమత , స్రవంతి,నిహారిక ,అనూష ,సాయి హర్ష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మునిసిపల్ అధికారుల అలసత్వం వల్ల రోడ్డుపై పాన్ టేలలు తోపుడు బండ్లు టిఫిన్ సెంటర్లు?

**-రాయికల్ పట్టణమండల ప్రజల ఆరోపణ**





**రాయికల్ పట్టణం,నవంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**
అంగడి బజార్ పాత బస్టాండ్ నుండి ఇటిక్యాల ఎక్స్ రోడ్ నుండి గాంధీ చౌక్ వరకు అప్పటి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మచ్చనారాయణ ఉన్నప్పుడు అట్టి రోడ్డు అందరి సహాయ సహకారంతో 40 పిట్ల వరకు విస్తరించి అందరిని సామాన్యపరిచి రెండు బస్సులు ఎదురెదురుగా వస్తుంటే పోయే విధంగా తయారు చేశారు
కానీ రోడ్డుపై టిఫిన్ సెంటర్, కూరాగయాల వాళ్ళు, అరటిపండ్లవారు కొబ్బరి బొండాలవాళ్లు రోడ్డుపైన పెట్టుకుని ముక్యంగా కబరేస్తాన్ ముందర దుకాణాలు పెట్టి మరీ రోడ్డును,దుకాణదారులు రోడ్ ను ఆక్రమించుకొని కిరాయాలకు ఇస్తున్నట్లు తెలిసింది దీనివల్ల ఆర్టిసి బస్సులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి
రాయకల్ పట్టణానికి వివిధ గ్రామాల నుండి సైకిల్ మోటార్లు ఆటో రిక్షాలు ట్రాక్టర్స్ అలాగే విద్యార్థుల స్కూల్ బస్సులు అవికాక ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు నడుస్తుంటాయి ఊరి మధ్య నుండి నిర్మల్ జగిత్యాల నేషనల్ హైవే నెంబర్ 61 రహదారి వెళుతుంటారు అలాగే నిర్మల్ నుండి కడెం నుండి రాయికల్ మీదుగా ఎన్నో బస్సులు ప్రైవేట్ వాహనాలు నడుస్తు%శీ%టాయి కానీ రోడ్డు చిన్నగా ఉండటంతో బస్సులు ఒకటి ఒకటి ఎదురవున్నాప్పుడు పోరాకుంట ఉంటుంది అంగడిబజార్ నుండి గాంధీ చౌక్ వరకు ప్రతి ఒక్క దుకాణం ముందర 6 ఫిట్లు జరుపుకొని పండ్ల దుకాణాలు పూల దుకాణాలు టిఫిన్ సెంటర్లు పెట్టుకున్నారు అంగడి బజారులో ఒక సైడ్ టిఫిన్ సెంటర్ ఒక సైడ్ చెట్టు కింద కాయగూరలు పండ్ల దుకాణాలు పెట్టి బండ్లు బస్సులు వెనుక తీయకుండా డ్రైవర్లకు కొన్ని బస్సు డ్రైవర్లు వెనుక సైడ్ వాహనాలు ఏర్పడక ముందుగా టిఫిన్ సెంటర్ చెట్ల కింద ఉన్న కాయగూరల దుకాణం రెంటి వల్ల బస్ డ్రైవర్లకు బస్సులు రివర్స్ తీయడానికి కష్టపడుతూ కొన్ని సందర్భాల్లో బళ్ళు యాక్సిడెంట్కు గురవుతున్నాయి ఇలా అంగడి బజార్ లో గల బాబాపాన్షాపు టిఫిన్ సెంటర్ చెట్టుకింద దుకాణం కాయగూరలా దుకాణం న%శీ%డి గాంధీ చౌక్ ద్వారా భారత్ మాత విగ్రహం వరకు మురికి కాలువ దాటి వారి ఇష్టానుసారం ముందు 6 ఫీట్లు జరిపి రోడ్డుపైనే బళ్ళు పెట్టుకుంటున్నారు ఎవరైనా షాప్ కి వస్తే మెయిన్ రోడ్ పై బండ్లు పెట్టి దుకాణాలకు రావాల్సి వస్తుంది ఈ విషయం పలుమార్లు మున్సిపల్ అధికారులకు అలాగే పోలీస్ స్టేషన్లో తెలిపిన ఏం ప్రయోజనం లేదు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా వార్డు కోక అధికారి కూడా ఉన్నాడు అలాగే టౌన్ ప్లానింగ్ అధికారి ఉండి కూడా ఆయన వెంబడి కింది స్థాయి ఇద్దరు అధికారులు కూడా ఉంటారు ఇంతమంది ఉండగా ఏ ఒక్కరోజు ఈ విషయంలో చర్యలు తీసుకోలేదు "మున్సిపల్ అధికారులు ఎందుకు ప్రభుత్వం జీతం ఇస్తున్నది ప్రజలకు సేవ చేయడానికి కానీ లంచాలకు అలవాటు" చేసుకుని ఎవరిని ఏమంటాలెరు మునిసిపల్ అధికారులా అలసత్వమా -?
మొన్నా ఒక బేకరీలో ఎక్స్పైరీ డేట్ అయి పోయిన యజమానికి పదివేల జరిమానా విధించామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తెలిపారు అలా బేకరీలలో నాణ్యత లేనిది ఎక్స్పైరీ డేట్ అయినవి ఎన్నో ఉన్నాయి ప్రతి బేకరీ ని మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు ఏది ఏమైనా మురికి కాలువ లోపలి భాగంలో వారు ఏం పెట్టుకున్నా గాని బస్సులకు గాని ప్రయాణికులకు గాని ఎలాంటి ప్రమాదాలు కాకుండా చూడాలని ఆటోలతో కూడా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి తప్పనిసరి అంగడి బజార్ నుండి భారత్ మాత విగ్రహం వరకు మురికి కాలువ రోడ్డుకు బయటకు వచ్చిన డబ్బాలను రిక్షాబండ్లను తొలగించాలని ఇది మున్సిపల్ అధికారుల పని అని వారు చర్యలు తీసుకోకుంటే రాయికల్ మావూరి ముచ్చట్లువాట్సాప్ గ్రూప్ యువకులు కలెక్టర్ వద్ద కి వెళ్లి రాయికల్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కావాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ వారి పై చర్యలు తీసుకుంటాలేదని యువకులు అంటున్నారు చికెన్ సెంటర్ వద్ద కోళ్లు వేసే జాలిలను రోడ్డుపై పెడుతున్నారని వాటి వల్ల కుక్కలు ఎక్కువ అయి ప్రజల మీద దాడి చేస్తున్నాయని ప్రజలు అంటున్నారు ఈ విషయంలో రోడ్డుపై మోటార్ సైకిల్ విచ్చలవిడిగా పెడుతున్నారని దీనిపై రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు "పాలకవర్గంవున్నప్పుడు మునిసిపల్ అధికారులు వారు చెప్పినట్లు వినేవారు" ఏది ఏమైనా వెంటనే వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల పట్టణ ప్రజలు కోరుతున్నారు

# రాయికల్ ఉర్దూ పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు అందజేత



**రాయికల్ పట్టణం, నవంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేని అని రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్ అన్నారు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన ఆయనకు 1992లో భారతరత్న పురస్కారం లభించిందనీ,విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా వర్ణిస్తూ విద్యావ్యవస్థకు బలమైన పునాది వేసిన మహానుభావుడని అన్నారు
స్వాతంత్ర్యసమరయోధులు,విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి భారత రత్న " మౌలానా అబుల్ కలాం ఆజాద్" జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం" గా జరుపుకుంటున్నామని తెలిపారు. వయోజన అక్షరాస్యత,సార్వత్రిక ప్రాథమిక విద్య,14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు
ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ,పట్టుదల,నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సోహెల్,తబ్లిక్ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్,అబ్దుల్ ఇమ్రాన్ హషాం,ఉపాధ్యాయులు ఇంతియాజ్, లైఫోద్దీన్, హేమావతి,జారిన, ఇఫక్,స రేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బాబా ఉత్సవాల పై రాష్ట్ర మంత్రుల బృందం సమీక్ష

## చరిత్రలో నిలిచిపోయే విధంగా బాబా ఉత్సవాలు -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు -ఆధ్యాత్మికత, శాంతి చాటేలా ఉత్సవాలను నిర్వహించాలి








**శ్రీ సత్య సాయి పుట్టపర్తి, నవంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం... రాష్ట్ర రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లు మంగళవారం స్థానిక సాయి ఆరామంలో జిల్లా కలెక్టర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అధ్యక్షతన జిల్లా అధికారులు, శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవాలకు సంబంధించిన సన్నాహాలు, భద్రతా ఏర్పాట్లు, వసతి, రవాణా, వైద్య సేవలు, ప్రజా సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు.

### విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

ఈ సందర్భంగా మంత్రుల బృంద చైర్మన్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయడమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావం, శాంతి, ప్రేమ చాటేలా ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని... ఆ మేరకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనే దృష్ట్యా అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి పట్టణంలో శుభ్రత, ట్రాఫిక్ నిర్వహణ, నీటి, విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ట్రస్టు సభ్యులు సూచించిన సలహాలు, సూచనలు కూడా దృష్టిలో ఉంచుకొని సమన్వయంగా కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు.

### ఘనంగా శతజయంతి ఉత్సవాలు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతికి వచ్చే లక్షలాది భక్తులకు గుర్తుండి పోయేలా ఉత్సవాల నిర్వహణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపడుతున్న పనులకు సంబంధించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు.

### పటిష్టమైన చర్యలు చేపట్టండి

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని... ముందుగానే లోటుపాట్లను సరిదిద్దుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి ఏ రోజు ఎంత మంది భక్తులు వస్తారు, వారికి ఏర్పాటు చేసిన వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయాలని, చిత్రావతి ట్యాంక్ బండ్ పై జంగిల్ క్లియరెన్స్ చేసి అభివృద్ధి చేయాలన్నారు.

### ఎయిడ్ సెంటర్లు ప్రతి విభాగంలో ఏర్పాటు

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి 100వ జయంతి వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రధానమంత్రి పర్యటనకు తగిన విధంగా ప్రతి అంశం పకడ్బందీగా అమలవ్వాలి అని సూచించారు. ప్రత్యేకంగా ఆరోగ్య శాఖ ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. ఆయన జిల్లా వైద్యాధికారులు, సూపరింటెండెంట్‌లు, వైద్య సిబ్బందితో మాట్లాడి.. వేడుకలకు విచ్చేసే భక్తులు, ప్రముఖులు, వృద్ధులు, మహిళలు, పిల్లలకు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పుట్టపర్తి ప్రాంతంలోని ప్రధాన రహదారులు, వసతి కేంద్రాలు, పలు ముఖ్యమైన పరిసర ప్రాంతాల్లో 24 గంటల అంబులెన్స్ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, సమీప ఆసుపత్రులు, ముఖ్యంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరంతర విధుల్లో ఉండాలని, భద్రతా కారణాల దృష్ట్యా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రతి విభాగంలో ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది నిరంతర పహరాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి విచ్చేసే సందర్భంలో ఎటువంటి వైద్య అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణ స్పందన ఇవ్వగల మొబైల్ మెడికల్ యూనిట్లు సిద్ధంగా ఉంచాలి. భక్తుల సంఖ్య అధికంగా ఉండే కారణంగా పర్యావరణ పరిశుభ్రత, తాగునీరు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

### జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికలు సిద్ధం

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు పకడ్బందీ చర్యలు చేపట్టి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పండుగ వాతావరణంలో జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వేడుకల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ముఖ్యంగా నవంబర్ 17 నుంచి 23 వరకు వివిధ ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా ఆధ్యాత్మిక వైభవానికి తగిన రీతిలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. పుట్టపర్తికి నలుదిక్కుల రోడ్లు మరమ్మత్తులు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి భక్తాదులు వేలాదిగా వస్తున్నారని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలన్నారు.

### సాయిబాబా మహాసమాధి దర్శనం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా జన్మ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జయంతి వేడుకల నిర్వహణపై ఇదివరకే సమీక్షించడం జరిగిందని ఈ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని దీనికై జిల్లా యంత్రాంగం శ్రీ సత్య సాయిబాబా ట్రస్ట్ సభ్యులతో సమన్వయం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శ్రీ సత్య సాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం వచ్చే భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వాహనాలకు పార్కింగ్ తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు.

### పుట్టపర్తికి దాదాపు 200 బస్సులు ఏర్పాటు

అంతకుముందు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్... శతజయంతి ఉత్సవాలకు సంబంధించి పుట్టపర్తిలో చేపట్టిన పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. వివిఐపి, వీఐపీల రాక సందర్భంగా ఎయిర్పోర్టు, హెలిపాడ్ల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, డస్ట్ బిన్ల ఏర్పాటు, బారికేడింగ్, భక్తులకు త్రాగునీటి వసతి, భోజన వసతి, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, పవర్ సప్లై, రహదారుల ఏర్పాటు, మెడికల్ క్యాంప్స్, డ్వాక్రా బజార్ ఏర్పాటు పై సమగ్రంగా వివరించారు. చిత్రావతి రివర్ ను చాలా వరకు సుందరీకరణ చేశామని, ఇంకనూ అక్కడ రోడ్డు పనులు జరుగుతున్నాయని అవి నేటికి పూర్తి అవుతాయని వివరించారు. త్రాగునీరు, భోజన వసతి నిరంతర విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగు దొడ్లు వంటి ఏర్పాట్లు, పారిశుద్ధం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు పుట్టపర్తి రావడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 200 బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాత్కాలిక వసతి మరుగుదొడ్లు వాహనాల పార్కింగ్ లలో చేస్తున్న ఏర్పాట్లపై వివరించారు. అమ్మకాలను పోలీసు రెవెన్యూ అగ్నిమాపకం ఇతర ముఖ్యమైన డిపార్ట్మెంట్ లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నట్లు వివరించారు. పుట్టపర్తి లో నిన్నటి నుంచి అక్కడక్కడ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంప్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి.. అన్ని శాఖల అధికారులను అందులో ఉంటారని.. ఎక్కడైనా ఏదైనా అవసరం, సమస్య వచ్చినప్పుడు కంట్రోల్ రూమ్ ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్కార చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

### పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

ఎస్పి ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలకు విబిఐబి విఐపి ల రాకను దృష్టిలో ఉంచుకొని.. కట్టుదిట్టంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రణాళిక ప్రకారం వాహనాల మూమెంట్ ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర రవాణా ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణ బాబు, పర్యాటక యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, డిఐజి షిమోషి భాజ్పై, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, జిల్లా అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**దేశ నిర్మాణంలో ఆజాద్ సేవలు చిరస్మరణీయం : నంద్యాల జాయింట్ కలెక్టర్ కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**నంద్యాల నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల... భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి పురస్కరించుకొని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం 2025 ను మొదటగా నంద్యాల మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్థూపం దగ్గర ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల డియోసెస్ బిషప్ ఆర్టీ రెవ్ సంతోష్ ప్రసన్నరావు జోసప్ , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి, ఉర్దూ డిఐ అస్మద్దీన్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , మెప్మా పీడీ వెంకట దాస్ తదితరులు హాజరయ్యారు ముందుగా, ముఖ్య అతిథులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ చేసిన పోరాటం, అలాగే స్వతంత్ర భారతంలో ఆయన తొలి విద్యా శాఖ మంత్రిగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. “ఆజాద్ గారు దేశంలో శాస్త్ర, సాంకేతిక విద్య అభివృద్ధికి, ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు బలమైన పునాదులు వేశారని . ఆయన కృషి ఫలితంగానే నేడు మన దేశం విద్యా రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని . నేటి యువత ఆజాద్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి” అని పిలుపునిచ్చారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని పెంపొందించడంలో ఆజాద్ ఆశయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోను , ప్రశంసా పత్రాన్ని బహుకరించడం జరిగింది. అలాగే వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన మైనార్టీ , క్రిస్టియన్ మైనార్టీ ప్రజలను ముఖ్యఅతిథిలు ఘనంగా సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ మైనార్టీ సంఘాల నాయకులు , మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు, నంద్యాల పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల కార్మికులకు విముక్తి



**గూడూర్ , నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-** కోనేరు సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి ఆధ్వర్యంలో బాల కార్మికులపై రిస్కు చేయడం జరిగింది రాజశేఖర్ కానిస్టేబుల్, సి ఆర్ పి భాష, శ్రీనివాసులు, మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొబిలైజర్ గూడూర్ పాత బస్టాండ్ నందు చైల్డ్ లేబర్ డ్రైవ్ కండక్ట్ చేయడం జరిగింది పులకుర్తి పి కోటకొండ పోలకల్ బెలగల్ వల్ల్యూర్ వివిధ ప్రాంతాల నుండి పత్తి వల్ల్యూర్చేను పనులకు బాలలను తరలిస్తుండగా కానిస్టేబుల్ సోమ గోపాల్ గారు పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇకపై నుంచి ఎవరైనా బాల బాలికలను తీసుకెళ్లినట్లు మా దృష్టికి వచ్చిందా మీపై కఠిన చర్యలు తీసుకుంటాము పిల్లలు బడికి పెద్దలు పనికి అని మన చట్టంలో ఉంది కాబట్టి మన చట్టాన్ని గౌరవించి పిల్లలందరిని స్కూల్ కి పంపించండి అలా పంపించినచో తల్లిదండ్రులకు తల్లికి వందనం అనే పథకంలో తల్లి ఖాతలోకి 15,000 వేయడం జరుగుతుంది కాబట్టి మీరు అందరూ దీనిని దృష్టిలో పెట్టుకొని పిల్లలను స్కూల్ కి పంపించండి నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతుల్లో ఉన్నది రేపటి భవిష్యత్తు కోసం పెద్దలందరూ కష్టపడి పనులు చేసుకుంటూ పిల్లలకు మంచి చదువులు చదివించి వారి భవిష్యత్తు బంగారు బాటగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతిలో ఉన్నది అని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాజశేఖర్ కానిస్టేబుల్, శ్రీనివాసులు, భాష సి ఆర్ పి మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొగలైజర్ తదితరులు పాల్గొన్నారు



# ఢిల్లీ పేలుళ్లకు 3 గంటల ముందే 'రెడ్డిట్'లో పోస్ట్..

# వైరల్ అవుతున్న విద్యార్థి హెచ్చరిక!


### ఎర్రకోట వద్ద భారీ భద్రతపై అనుమానం వ్యక్తం చేసిన 12వ తరగతి విద్యార్థి

### సాయంత్రం 4 గంటలకు పోస్ట్

### రాత్రి 7 గంటల సమయంలో కారు బాంబు పేలుడు

ఢిలీ **నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుళ్లకు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దుర్ఘటన జరగడానికి కేవలం మూడు గంటల ముందు, ఒక విద్యార్థి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'రెడ్డిట్'లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. పేలుడు జరిగిన ప్రదేశంలో భారీగా భద్రతా బలగాలను మోహరించడంపై అతను ఆ పోస్ట్‌లో అనుమానం వ్యక్తం చేశాడు.

12వ తరగతి చదువుతున్నట్లు చెప్పుకున్న ఒక విద్యార్థి, సాయంత్రం 4 గంటల సమయంలో 'ఢిల్లీలో ఏదో జరగబోతోందా?' అంటూ ఒక పోస్ట్ పెట్టాడు. "నేను ఇప్పుడే స్కూల్ నుంచి వచ్చాను. ఎర్రకోట, మెట్రో స్టేషన్ల వద్ద ఎన్నడూ లేనంతగా పోలీసులు, ఆర్మీ సిబ్బంది, మీడియా కనిపిస్తున్నారు. మెట్రోలో ప్రయాణిస్తున్నప్పుడు కూడా నేను ఇంతమంది సైన్యాన్ని ఎప్పుడూ చూడలేదు. అసలు ఇక్కడ ఏం జరుగుతోంది?" అని ఆ పోస్ట్‌లో ప్రశ్నించాడు.



రాత్రి 7 గంటల ప్రాంతంలో అదే ప్రాంతంలో పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారు పేలిపోయిన తర్వాత, ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఘటన జరగబోయే ప్రదేశం, సమయం విషయంలో ఇంత కచ్చితంగా అనుమానం వ్యక్తం చేయడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. "అతను మనల్ని తెలియకుండానే హెచ్చరించడానికి ప్రయత్నించాడు", "అతను కచ్చితమైన ఆలోచనతో భవిష్యత్తును అంచనా వేశాడు" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనపై ఉగ్రవాద కోణంలో విచారణ జరుగుతోంది. అదే రోజు ఫరీదాబాద్‌లో ఉగ్రవాద ముఠాకు చెందిన పలువురు అనుమానితులను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై స్పందిస్తూ, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరుపుతామని తెలిపారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో, ఢిల్లీ పోలీసుల యాంటీ-టెర్రర్ విభాగం సంయుక్తంగా ఈ కేసును విచారిస్తున్నాయని ఆయన ధృవీకరించారు.

# యువత భవిష్యత్ కోసమే కూటమి కృషి

### సంస్థల ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు

### గూగుల్ రాకతో మారనున్న ఏపి ముఖచిత్రం: కేశవ్

అనంతపురం,, **నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సెరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోందన్నారు. భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. రేపు విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.



-----

# ఆజాద్‌కు నివాళి అర్పించిన చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలోనే మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి నివాళి అర్పించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ట్వీట్ పెట్టారు. సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు.



# అమరావతిలో ఎం.ఎస్.కె ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీ.. ఘనంగా భూమి పూజ

**అమరావతి, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు పడింది. భారత క్రికెట్ జట్టు మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం.ఎస్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో "ఎం.ఎస్.కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ" ఏర్పాటు కానుంది. ఈ అకాడమీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కె ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మెరికల్లాంటి యువ క్రీడాకారులను దేశానికి అందించడమే లక్ష్యంగా ఈ అకాడమీని స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్రికెట్ అకాడమీని నిర్మించనున్నారు. ఇది కేవలం శిక్షణా కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి క్రీడా సముదాయంగా అభివృద్ధి చెందుతుందని ఎం.ఎస్.కె వివరించారు. ఈ అకాడమీ ద్వారా స్థానిక క్రికెటర్లలోని ప్రతిభను పెంపొందించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ సమీకృత క్యాంపస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ మైదానం, పలు ప్రాక్టీస్ గ్రౌండ్లు, అత్యాధునిక శిక్షణా సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఆధునిక నెట్లతో పాటు క్రీడాకారుల సామర్థ్యాన్ని విశ్లేషించే సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇండోర్ ట్రైనింగ్ అకాడమీ దీని ప్రత్యేకత. క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యతనిస్తూ అంతర్జాతీయ రెసిడెన్షియల్ పాఠశాలను కూడా ఇక్కడే నిర్మించనున్నారు. క్రీడాకారులు, సందర్శక జట్ల కోసం ప్రత్యేక వసతి, హాస్టల్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. స్థానిక టోర్నమెంట్ల నిర్వహణ కోసం మినీ క్రికెట్ స్టేడియం, అత్యాధునిక జిమ్, ఫిజియోథెరపీ, పునరావాస కేంద్రాలు కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంటాయి. అమరావతిని ఒక క్రీడా కేంద్రంగా మార్చే లక్ష్యంతో సీఆర్డీఏ ఈ అకాడమీ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తోంది.

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

### పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం

### ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు

న్యూఢిల్లీ,, **నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థాం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.



# కృష్ణా జిల్లాలో ఘోర ప్రమాదం..

### ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకుల మృతి


మచిలీపట్నం**వంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
ఉయ్యూరు-మచిలీపట్నం జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



వివరాల్లోకి వెళితే.. గండిగుంట సమీపంలో వేగంగా వెళుతున్న ఓ కారు అదుపుతప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మృతులను కుందేరు గ్రామానికి చెందిన చింతయ్య (17), రాకేశ్ బాబు (24), ప్రిన్స్ (24)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతివేగం కారణంగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. స్థానికులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నారు.ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందడంతో కుందేరులో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రజలు అప్రమత్తం కావాలి.

**అమరావతి, నవంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు.ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో



ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు.భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.